www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
19 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:356

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# తెలంగాణ మేమే ఇచ్చినం

## రాజకీయంగా నష్టపోతామని తెలిసినా జనం కోసం ఇచ్చినం

- దొరల తెలంగాణ ప్రజల తెలంగాణ కోసం పోరాటం
- కేసీఆర్ హామీలు ఏమయ్యాయి?
- దళితులకు మూడెకరాలా భూమి ఏమైంది?
- కేసీఆర్ పై ఐటీ కేసులు ఎందుకు ఉండవు?
- ములుగు బహిరంగసభలో రాహుల్ గాంధీ

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ తామే ఇచ్చామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టపోతామని తెలిసినా ప్రజల కోసం ఇచ్చామన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ములుగులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చింది.. ఆ హామీని కాంగ్రెస్ ఎలా సాకారం చేసిందో ప్రపంచమంతా చూసిందన్నారు. సాధారణంగా తమకు నష్టం కలిగించే నిర్ణయాలు పార్టీలు తీసుకోవని, కాంగ్రెస్ మాత్రం తనకు నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చిందన్నారు.

**బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ ఒక్కటే**

''తెలంగాణలో బీజేపీ చిరునామా కోల్పోయింది. ఇక్కడ బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుంటోంది. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయి. వాటితో ఎంఐఎం కూడా కలిసే ఉంది. పార్లమెంట్‌లో భాజపా ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ , ఎంఐఎం మిలాఖత్ అయ్యాయి. కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ, ఐటీ కేసులు ఏమీ ఉండవు.. ఇదే భారాస, భాజపా మిలాఖత్‌కు నిదర్శనం. నన్ను కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా వేధించింది.. కానీ, కేసీఆర్‌పై మాత్రం ఒక్క కేసు కూడా ఉండదు. మీరు భారాసకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్టే'' అని రాహుల్ గాంధీ అన్నారు.

**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం**

"కేసీఆర్ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామన్నారు.. ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు.. ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు.. ఎంత మందికి ఇచ్చారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు.. ఎంత మందికి చేశారు? కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ మేం నెరవేర్చాం. రాజస్థాన్‌లో అందరికీ ఉచిత వైద్యం ఇస్తామన్నాం.. అమలు చేసి చూపాం. రూ.25 లక్షల వరకు ఉచితంగానే వైద్యం అందిస్తున్నాం. రాజస్థాన్‌లో ఉచిత వైద్యం పథకం దేశంలోనే అద్భుతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం క్వింటాల్ రూ.2,500కు కొంటున్నాం. దేశంలోనే వరిధాన్యం కొనుగోలు ధర ఛత్తీస్‌గఢ్‌లోనే ఎక్కువ. కర్ణాటక వెళ్లి చూడండి.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ప్రతి నెలా మహిళలకు వారి అకౌంట్‌లోకి ఉచితంగా డబ్బు పడుతోంది. ఇచ్చిన మాటను కాంగ్రెస్ తప్పకుండా నిలబెట్టుకుంటుంది" అని రాహుల్ గాంధీ అన్నారు.

..మిగతా 2 లో



# 24 గంటల కరెంట్ కావాలా?
# 3 గంటలు కావాలా?

- కర్ణాటకలో కాంగ్రెస్ ఏ పార్టీ తీసుకొచ్చింది?
- కాంగ్రెస్ వస్తే రైతులకు గోసే
- పాలమూరును చూస్తే నా కళ్లల్లో నీళ్లు తిరిగేవి?
- ఇప్పుడు మొత్తం పరిస్థితి మారిపోయింది :కేసీఆర్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

దేశంలో వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం మాదే. ఏ రాష్ట్రానికి వెళ్లినా అక్కడి రైతుల పరిస్థితి ఏంటో తెలుస్తుంది. ఇవ్వాళ కాంగ్రెస్ వాళ్లు వచ్చి ఎన్నో వాగ్దానాలు చేస్తున్నారు. పక్కన ఉన్న కర్ణాటకలో వాళ్లు ఏ పాటి కరెంట్ ఇస్తున్నారో అందరికీ తెలుసని బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతులు గోస పడక తప్పదని హెచ్చరించారు. మీకు 3 గంటల కరెంట్ కావాలా.. లేదంటే 24 గంటల కరెంట్ కావాలో తేల్చుకోవాలని సూచించారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జడ్చర్ల నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని, మాట్లాడారు.



ఉద్యమ సమయంలో పాలమూరు జిల్లాలోని ఏ మూలకు పోయినా, ఏ ప్రాంతానికి వెళ్లినా నా మనసు దుఖంతో నిండిపోయేది. నా కళ్లల్లో నీళ్లు వచ్చేవి. అందుకే మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలని ఆనాడు ప్రొఫెసర్ జయశంకర్ చెప్పారు. అందుకే ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేశాను. ఆ ఎన్నికల సమయంలో డాక్టర్ లక్ష్మారెడ్డి ముందుండి, తన భుజాల మీద భారం వేసుకొని నన్ను ఎంపీగా గెలిపించారని సీఎం కేసీఆర్ అన్నారు.


నేను తెలంగాణ కోసం చాలా ఏండ్లు పోరాటం చేసినప్పటికీ.. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉంటూనే రాష్ట్రాన్ని సాధించిన విషయం ఎప్పటికీ చరిత్రలో నిలిచి ఉంటుందని అన్నారు. అప్పట్లో మనుషులే కాదు.. చెట్లు కూడా బక్కగా ఉండేవి. పాలమూరు గోస చూసి ఎంతో బాధపడ్డాము. కానీ ఇవ్వాళ పాలమూరులో వలసలు ఆగిపోయి.. వేరే రాష్ట్రాల నుంచి ఇక్కడకు రైతు కూలీలు వచ్చే పరిస్థితి నెలకొన్నదని కేసీఆర్ చెప్పారు.

ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్ష్మారెడ్డి మంత్రి అయ్యారు. ఎన్నో పనులు ఇక్కడ చేపట్టారు. ఇవాళ రాష్ట్రంలో అనేక డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయంటే అది లక్ష్మారెడ్డి పుణ్యమే అని కేసీఆర్ చెప్పారు. మరోసారి లక్ష్మారెడ్డిని జడ్చర్ల నుంచి గెలిపించాలని కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.



## సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాగిడి లక్ష్మారెడ్డి

**ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. బుధవారం రాత్రి మేడ్చల్ లో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాగిడి లక్ష్మారెడ్డికి సీఎం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు అనుచరులు, ఇతర నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి పూడూరి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రవల్లిక కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**– ఆమె తమ్ముడికి ఉద్యోగం**

**విశాలభారతి, హైదరాబాద్:** హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ హాస్టల్‌లో ఉరేసుకొని చనిపోయిన వరంగల్ విద్యార్థిని మర్రి ప్రవల్లిక కుటుంబానికి మంత్రి కేటీఆర్ భరోసానిచ్చారు. ప్రవల్లిక కుటుంబ సభ్యులు బుధవారం ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను కలిశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రవల్లిక కుటుంబానికి జరిగిన నష్టాన్ని పూడ్చలేమని అన్నారు. ప్రవల్లిక మరణానికి కారణమైన వ్యక్తిని పట్టుకొని, చట్టపరంగా శిక్ష పడేలా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రవల్లిక కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటామని.. తమ్ముడికి ఉద్యోగం ఇస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్ కరీంనగర్‌లో జరిగిన సభలో కూడా వెల్లడించారు. ప్రవల్లిక మరణం చాలా దురదృష్టకరమని, కానీ ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నాయని అన్నారు. అమ్మాయిని వేధించి, ఆమె చావుకు కారణం అయిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ముమ్ముందు జరగకుండా

..మిగతా 2 లో




# జనసేన మద్దతు కోరిన బీజేపీ

**సెటిలర్ల ఓట్లుపైనే ఆశలు**

విశాలభారతి,హైదరాబాద్: జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌ను తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కలిశారు. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని కోరారు. అయితే ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తానని పవన్‌కల్యాణ్ చెప్పినట్లు సమాచారం.

తెలంగాణలో జనసేన పోటీపై ఇప్పటివరకూ క్లారిటీ రాలేదు. 32 నియోజకవర్గాలకు ఇటీవలే ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించారు పవన్‌కల్యాణ్. ఈసారి తప్పనిసరిగా పోటీ చేయాలని జనసేన నేతలు పవన్‌ను కోరుతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్న జనసేన ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలోనే జనసేన మద్దతు కోరింది బీజేపీ. అయితే ఏపీలో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించిన పవన్‌కల్యాణ్.. తెలంగాణలో బీజేపీతో కలిసి వెళ్తారా లేదా అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఎన్డీఏలో కొనసాగుతున్నట్లు పవన్ చెప్తున్నప్పటికీ.. కొద్దిరోజులుగా బీజేపీకి దూరంగా ఉంటున్నారు. తాజాగా కిషన్ రెడ్డి, లక్ష్మణ్.. పవన్ మద్దతు కోరడం హాట్ టాపిక్‌గా మారింది.

మరోవైపు తెలంగాణలోనూ జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. తెలంగాణలో పోటీపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని తాజాగా పవన్‌కల్యాణ్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో పవన్‌కల్యాణ్.. తెలుగుదేశం, బీజేపీలలో ఎవరికి మద్దతిస్తారో వేచి చూడాల్సిందే.



# 'అలయ్ బలయ్' కార్యక్రమానికి కాసానికి ఆహ్వానం

- ఆహ్వాన పత్రికను అందజేసిన దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి
- బీసీల ఐక్యత, ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్న 'కాసాని'

**విశాల భారతి, హైదరాబాద్:**

'అలయ్‌బలయ్' అంటే దత్తాత్రేయ.. తెలంగాణ సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం.. మన తాత ముత్తాతల నుంచి వస్తుంది తెలంగాణ మర్యాద.. హైదరాబాద్ లో దసరా పండుగ అతి పెద్ద పండగ. కాగా బంధాలు, ప్రేమానురాగాల సజీవ సాక్ష్యం ' అలయ్.. బలయ్' దసరా పండగ తర్వాత హైదరాబాద్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది నిర్వహించే.. 'అలయ్.. బలయ్' కార్యక్రమానికి టీటీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరు కావాలని దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఆహ్వానించారు. ఈ మేరకు ఆమె ఎన్టీఆర్ భవన్‌లో కాసానిని కలిసి అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. 'బీసీల ఐక్యత, ఆత్మగౌరవం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ మా తండ్రి దత్తాత్రేయకు ఆప్తమిత్రుడు, తాము ప్రతి ఏటా దసరాకు నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన తప్పకుండా హాజరవుతారు' అని బండారు విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకల భిక్షపతి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవల్లిక కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

చూస్తామని కేటీఆర్ చెప్పారు.ఇక మంత్రి కేటీఆర్‌ను కలిసిన అనంతరం ప్రవల్లిక తమ్ముడు ప్రణయ్ మాట్లాడుతూ.. అక్క మరణానికి సంబంధించిన కేసు పురోగతిపై డీజీపీ మహేందర్ రెడ్డితో కేటీఆర్ మాట్లాడారని చెప్పాడు. తమ కుటుంబానికి అండగా ఉంటానని కేటీఆర్ భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నాడు. తమను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారని అన్నారు. మంత్రి కేటీఆర్‌ను కలిసిన తర్వాత తప్పకుండా అక్కకు న్యాయం జరుగుతుందనే ధీమా పెరిగిందని ప్రణయ్ పేర్కొన్నాడు.

# రాహుల్ వచ్చి చేసేదేం లేదు..

- అంకాపూర్ చికెన్ తినేసి వెళ్లండి
- కాంగ్రెస్ అగ్రనేతలు వచ్చి తమకు ఏమీ చెప్పనక్కరలేదు
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇంత అభివృద్ధి జరిగిందా
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**విశాలభారతి స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రజలంతా బాగానే ఉన్నారని.. ఇప్పుడున్న మంచి వాతావరణాన్ని మళ్లీ చెడగొట్టవద్దని కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఇవాళ్టి నుంచి మూడ్రోజుల పాటు రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో కవిత ఆయన పర్యటనపై స్పందించారు. విభజన చట్టంలోని తెలంగాణకు రావాల్సిన వాటాల గురించి రాహుల్ ఎప్పుడైనా ప్రశ్నించారా అంటూ నిలదీశారు.
విభజన చట్టంలో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి రాహుల్ గాంధీ ఎప్పుడైనా ప్రశ్నించారా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అందుకే రాహుల్ జీ మీరు ఇక్కడికి వచ్చి చేసేదేం లేదు.. అంకాపూర్ చికెన్ తినేసి వెళ్లండని వ్యంగ్యంగా చురకలు అంటించారు. నిజామాబాద్లోని బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలతో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని.. రాహుల్గాంధీ, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు.
నిజామాబాద్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని కవిత తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు వచ్చి తమకు ఏమీ చెప్పనక్కరలేదని వ్యాఖ్యానించారు. బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనే కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వచ్చి ఇక్కడ చెప్పాల్సింది ఏమీ లేదన్నారు. వేల మంది బీసీ యువకులు విదేశాలకు వెళ్లి చదువుకునే అవకాశం.. సీఎం కేసీఆర్ కల్పించారని తెలిపారు.
రైతు బంధు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నామని ఎమ్మెల్సీ కవిత వెల్లడించారు. రైతులపై రాజకీయం చేయడం కాంగ్రెస్ నేతల నైజమని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పరిపాలనలో హైదరాబాద్కు వందల కంపెనీలు వచ్చాయని గుర్తు చేశారు. గత చరిత్రను చూసుకుంటే ఏ రాష్ట్రంలో అయినా సీఎంను మార్చాలని చూపినప్పుడల్లా మత కల్లోలాలు రేపింది ఎవరని ప్రశ్నించారు.
కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇంతగా అభివృద్ధి జరిగిందా అని రాహుల్ గాంధీని కవిత ప్రశ్నించారు.
"రైతులను కాపాడుకునే నైజం సీఎం కేసీఆర్ది. రైతులతో రాజకీయం చేసే నైజం రాహుల్ గాంధీది. రాజకీయం కోసం రెండు మాటలను చెప్పే నాయకులను నమ్ముతారో.. ఎలక్షన్ ఉన్నా లేకున్నా మీతో పాటు నిలబడే వాళ్లను నమ్ముతారో ప్రజలే తేల్చుకోవాలి. అన్ని మతాలు కలిసి తెలంగాణలో చాలా శాంతియుతంగా ఉంటున్నాం. హైదరాబాద్లో ఈరోజు అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నాయి." కవిత, ఎమ్మెల్సీ
65 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమిటో రాహుల్గాంధీ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ ఎప్పుడూ ఆలోచించలేదని అన్నారు. తెలంగాణ ప్రజలంతా బాగానే ఉన్నారని.. మంచి వాతావరణం మళ్లీ చెడగొట్టకండని హితవు పలికారు. నిజామాబాద్లో అంకాపూర్ చికెన్ రుచి చూడాలని రాహుల్ను కవిత కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాహుల్ గాంధీకి తెలంగాణ గుర్తుకు వస్తుందా అంటూ కవిత ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు




## టీటీడీపీ ప్రెసిడెంట్ కాసానితో ఉండవల్లి శ్రీదేవి భేటీ

- తెలంగాణ లో తాజా రాజకీయాలపై చర్చ

**విశాల భారతి, హైదరాబాద్ :** తెలంగాణ లో ఎన్నికల వేడి సందడిగా మారింది. ఏపీ కి చెందిన నేతలు కూడా తెలంగాణ రాజకీయాల పై దృష్టి సారించారు. టీడీపీని బలోపేతం చేస్తూనే ప్రజల వద్దకు వెళ్లాలని టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నిర్ణయించారు. మరో వైపు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ చేపట్టారు. తాజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ను మర్యాద పూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ను ఎమ్మెల్యే శ్రీదేవి తిరుమల తిరుపతి వెంకటేశ్వర్లు పద్మావతి స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు తదనంతర పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాగా, ఈ భేటీలో తెలంగాణ తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి, టీడీపి రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మేకల భిక్షపతి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ మార్పునకు ఇంటర్ బోర్డు అవకాశం

- వచ్చేనెల 18 వరకు చాన్స్
- ఇంటర్ బోర్డు వెల్లడి



**హైదరాబాద్,విశాలభారతి:** ఇంటర్మీడియట్ విద్యను ప్రైవేట్ గా అభ్యసించే విద్యార్థులు మార్చి 2024లో నిర్వహించే పరీక్షలలో ఆర్ట్స్, హ్యూమానిటీస్ గ్రూప్‌తో చదివే అభ్యర్థులకు, సైన్స్ నుంచి ఆర్ట్స్,హ్యూమానిటీస్‌కు తమ గ్రూప్‌ను మార్చుకోవాలనుకునే వారికి అవకాశం కల్పించినట్టు ఇంటర్మీడియట్ కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇదివరకు మొదటి, ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన అభ్యర్థులు అదనంగా రెండో బాషాగా మార్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. బైపీసీతో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు, గణితం అదనపు సబ్జెక్ట్‌గా కోరుకునే అభ్యర్థులకు అవకాశం కల్పించారు . హాజరునుండి మినహాయింపు కోసం అభ్యర్థులు నిర్దేశించిన రుసుము రూ.500 చెల్లించాలని సూచించారు . చివరి తేదీ 18 నవంబర్ 2023 లోగ చెల్లించాలని తెలిపారు . రూ 200 లేట్ ఫీతో 30 నవంబర్ 2023 గా నిర్ణయించారు . మిగతా వివరాలకు వెబ్ సైట్ tsbie.cgg.gov.in ను సందర్శించాలని సూచించారు.

# చంద్రబాబు బెయిల్ పిటిషన్ నవంబర్ 7 వరకు వాయిదా

- ముందస్తు బెయిల్ పొడిగింపు



**విశాలభారతి, హైదరాబాద్:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుకు సంబంధించి హైకోర్టులో విచారణ వాయిదా పడింది. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసులో ఇవాళ్టి వరకు ఆయనను అరెస్టు చేయవద్దని ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తాజాగా విచారణను నవంబర్ 7కు హైకోర్టు వాయిదా వేసింది. అప్పటి వరకూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని హైకోర్టు తెలిపింది. ముందస్తు బెయిల్ పొడిగించినట్లయింది. విచారణ సమయంలో.. సుప్రీంకోర్టులో 17ఏ సెక్షన్ వర్తింపుపై తీర్పు రానుందని.. అందులో తమకు అనుకూలంగా తీర్పు వస్తే..ఈ కేసుకు కూడా వర్తిస్తుందని చంద్రబాబు తరపు లాయర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ విచారణపై గతంలో హైకోర్టు స్టే విధించింది. ఏసీబీ కోర్టులో విచారణపై స్టేను నవంబర్ 7 వరకు హైకోర్టు పొడిగించింది.

**ఫైబర్ నెట్ కేసులో పీటీ వారెంట్ పై విచారణ వాయిదా**

ఫైబర్ నెట్ కేసులో ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన సంగతి తెలిసిందే. పీటీ వారెంట్ పై నేడు చంద్రబాబును ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టాల్సి ఉంది. అయితే.. మంగళవారం నాడు ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేసింది. అంతేకాదు.. విచారణ జరిగేదాకా బాబును అరెస్ట్ అరెస్ట్ చేయొద్దని సీఐడీ తరపు న్యాయవాది రోహత్గీకి కోర్టు సూచించింది. ఇప్పుడు అదే అంశాన్ని మెమో ద్వారా ఏసీబీ కోర్టుకు సీఐడీ తెలిపింది.

**చంద్రబాబు హెల్త్ బులెటిన్ పై విచారణ జరపనున్న ఏసీబీ కోర్టు**

చంద్రబాబు హెల్త్ బులిటెన్ పిటిషన్‌పై కూడా నేడు ఏసీబీ కోర్టులో విచారణ జరగనున్నది. బాబు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు హెల్త్ బులెటెన్ విషయంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కౌంటర్ వేయాలని సీఐడీని ఇప్పటికే కోర్టు ఆదేశించింది. నిన్న సాయంత్రం సీఐడీ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ జరిగే అవకాశం ఉంది.

# యువత నిశ్శబ్ధయుద్ధం చేస్తోంది

- యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్ ది
- తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టే
- రాబోయే రోజుల్లో బీజేపీ జాతీయ నాయకత్వం పర్యటిస్తుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో నిశ్శబ్ధంగా ఉన్న యువత.. కాంగ్రెస్, బీఆర్ఎస్కు వ్యతిరేకంగా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్ది అయితే.. తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. ప్రజలను మభ్యపెడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. నిశ్శబ్ధంగా ఉన్న యువత.. కాంగ్రెస్, బీఆర్ఎస్కు వ్యతిరేకంగా పనిచేస్తోందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పెద్దపల్లికి చెందిన బీఆర్ఎస్ జెడ్పీటీసీ సంధ్యారాణితో పాటు పలువురు సింగరేణి కార్మికులు.. కిషన్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సమక్షంలో బీజేపీలోకి చేరారు.
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్ది అయితే.. తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణలో పర్యటిస్తుందని వివరించారు.
డబుల్ బెడ్రూం పంపిణీ పేరుతో పేదలను, రుణమాఫీ పేరుతో రైతులను, మూడెకరాల భూమి పంపిణీ చేస్తానని దళితులను కేసీఆర్ మోసం చేస్తున్నారని కిషన్రెడ్డి ధ్వజమెత్తారు. లక్షలాది దళిత కుటుంబాలుంటే.. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకం ఇచ్చుకుంటూ అందరికి ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు.
గిరిజనబంధు ఇస్తానని చెప్పి అది ఇంకా ప్రారంభానికి నోచుకోలేదని.. గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతం అమలు చేయాల్సిన రిజర్వేషన్లు పేపర్కే పరిమితమైందని దుయ్యబట్టారు. విద్యా ఉద్యోగాల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. మహిళల పొదుపు సంఘాలకు పావలా వడ్డీతో రుణాలు ఇవ్వలేదన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఎక్కడా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని అటకెక్కించరన్నారు. విద్య, వైద్య రంగానికి బడ్జెట్లో నిధులు తగ్గించారన్నారు.
నేడు ఎన్నికల వేళ ఓట్లకోసం కాంగ్రెస్ నాయకులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వచ్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది అమరవీరులు కావడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని దుయ్యబట్టారు. తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్కు సరైన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.
"బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోంది. సైలెంట్గా ఉన్న యువత.. కాంగ్రెస్, బీఆర్ఎస్కు వ్యతిరేకంగా పనిచేస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్కు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు.

# తెలంగాణ మేమే ఇచ్చినం

### యువతను, ఉద్యమకారులను మోసం చేసిన బీఆర్ఎస్: ప్రియాంక



ముందుగా మాట్లాడిన ప్రియాంక వాద్రా బీఆర్ఎస్ మోసపూరిత విధానాలపై ఫైర్అయ్యారు. విద్యార్థులను, యువతను, తెలంగాణ ఉద్యమకారులందరినీ బీఆర్ఎస్ మోసం చేసిందన్నారు. తెలంగాణలో అధికారంలో వస్తే రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. చెరుకు, పత్తి పంటకు ఎంఎస్‌పీ కంటే ఎక్కువ ధరకే పంటను అందిస్తామన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. ఆదివాసుల, గిరిజనుల హక్కులను బీఆర్ఎస్ పార్టీ కాలరాసింది. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి నుంచో ఆదివాసులు, గిరిజనులపై ప్రత్యేక అభిమానముందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ రిమోట్ కేంద్రంలోని నరేంద్ర మోదీ చేతుల్లో ఉంది. భూదాన్ భూములను ఆన్‌లైన్‌లో తొలిగించి బీఆర్ఎస్ ఆక్రమించుకుందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వందల కోట్లు లూటి చేసి భారీ బిల్డింగులు కట్టుకున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణ తెస్తానని చెప్పి ప్రజలను వంచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరే మహిళా మంత్రులు ఉన్నారన్నారు. ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా, వైన్ మాఫియా రాష్ట్రాన్ని దోచుకుంటుందన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని ప్రియాంకా అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ డీఎన్ఏ ఒక్కటే అన్నారు. అటు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.

### ప్రతి ఆడబిడ్డ మెడలో తులం బంగారం : రేవంత్‌రెడ్డి



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకం కింద ప్రతీ ఆడబిడ్డకు రూ. లక్ష ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు అమలు కావాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. "2004లో కరీంనగర్ గడ్డపై సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని హామీ ఇచ్చారు. ఏపీలో, కేంద్రంలో అధికారం కోల్పోయి, తెలంగాణలో కష్టాలు ఎదురైనా సోనియా గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మహాలక్ష్మి గ్యారంటీ ద్వారా ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల మొదటి తారీకున రూ.2500 ఖాతాలో వేస్తాం. ఆనాడు కట్టెల పొయ్యితో ఆడబిడ్డలు కష్టపడుతున్నారని సోనియా గాంధీ రూ.400 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తే నేడు ప్రధాని మోదీ రూ.1200 వసూలు చేస్తున్నారు. ఆడబిడ్డల కష్టాలు తీర్చడానికి అటక మీద గ్యాస్ పొయ్యి కిందకు దించడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇంటికి తెచ్చిస్తాం. రైతు భరోసా పథకం కింద ఏటా రూ.15 వేలు ఇయ్యాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తాం. వ్యవసాయం ఉన్నవాళ్లకు ఉచిత కరెంట్, పేదవాళ్లు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తాం. యువ వికాసం పథకం కింద రూ.5 లక్షల సాయం చేస్తాం. కల్యాణలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తుంది. ప్రతి ఆడబిడ్డ మెడలో తులం బంగారం ఉండేలా చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## త్రిపుర గవర్నర్‌గా బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి

- రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ



**ఢిల్లీ, విశాల భారతి:** త్రిపుర, ఒడిశా రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ బుధవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి, ఒడిశా గవర్నర్‌గా రఘుబర్ దాస్ లను నియమించారు. నల్లు ఇంద్రసేనారెడ్డి తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నేత, రఘుబర్ దాస్ ఝార్ఖండ్ మాజీ సీఎం అని తెలిసిందే. ఉమ్మడి ఏపీలో నల్లు ఇంద్రసేనారెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని సూర్యాపేట జిల్లా. మలక్‌పేట నుంచి గతంలో మూడు సార్లు బీజేపీ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన సేవలు గుర్తించిన పార్టీ హైకమాండ్ ఉమ్మడి ఏపీ అధ్యక్షుడిగానూ బాధ్యతలు అప్పగించింది. 2022లో బీజేపీ చేరికలు, సమన్వయ కమిటీ చైర్మన్‌గా ఇంద్రాసేనారెడ్డి నియమితులయ్యారు. ఒడిశా గవర్నర్‌గా నియమితులైన రఘుబర్‌దాస్ 2014 నుంచి 2019 వరకు ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. జాతీయ స్థాయిలో పార్టీకి ఉపాధ్యక్షుడిగా చేసిన అనుభవం ఆయన సొంతం. ఇంద్రసేనారెడ్డి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో నల్లు రాంరెడ్డి, హనుమాయమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుండి 1972లో ఎం.ఎస్.సి పూర్తి చేసి, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి 1975లో ఎం.ఫిల్ పూర్తి చేశారు. విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే రాజకీయాల పట్ల ఆసక్తి కలిగింది. దాంతో 1980లో భారతీయ జనతా పార్టీ లో చేరారు ఇంద్రాసేనా రెడ్డి. ఆయన 1983, 1985, 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్‌పేట్ నియోజకవర్గం నుండి మూడుసార్లు బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1996, 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ లోకసభ నియోజకవర్గం నుంచి, 2009లో మల్కాజ్‌గిరి లోకసభ నుంచి, 2014లో భువనగిరి లోకసభ స్థానానికి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిచెందారు. ఈ క్రమంలో ఆయన బీజేపీలో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేశారు.

# పట్టు చీరల లారీ సీజ్

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రము లో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీల్లో ఆందోళనలు చోటు చేసున్నాయి. నగరం లో ఉన్నా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వివిద రకాల తాయిలాలను అందజేసి శాషన సభ ఎన్నికల్లో గెలుపే ధ్యేయం గా అడ్డదారి తోకుతున్న అభ్యర్థులు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర పోలీస్ బండి ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జంట నగరాల్లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన తఖికీల్లో లెక్కకు మించిన కోట్ల రూపాయల నగదు సీజ్ చేయమే కాక బంగారం వెండి దొరకడం అధికారుల్లో ఆశ్చర్యం కలిగిస్తుంది. నగరమే కాకుండా నగర సరిహద్దుల్లో కూడా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన తఖికీలు చేయగా కళ్ళు భైర్లు కమ్మే మద్యం సీసాలు వెలుగు చూస్తాయి. అలాగే వీటికి తోడు అంతర్జాతీయ ముఠా నాయకులు మాదాక ద్రవ్యాలు సరఫరా చేస్తుంటే తనికెల్లో వెలుగు చూడగా ఉన్నత అధికారులు ఐపీఎస్ లకు చెమటలు పట్టిస్తున్నాయి. ఎన్నికల అధికారి ఆదేశల మేరకు విలువైన వస్తువులు,నగదు, మద్యం బాటిల్లు, వాహనాలు కూడా పోలీస్ సీజ్ చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోలో విశ్వాసనీయ సమాచారం మేరకు ప్రగతి నగర్ లో ని పంచవటి అపార్ట్మెంట్ లో పోలీస్ లు దాడులు చేయగా పెద్ద ఎత్తున 2.26కోట్ల విలువైన పట్టు చీరల లారీ ని స్వాదినం చేసుకున్నారు. పోలీస్ అసలు విషయం తెలుసుకోగా వరంగల్ కాసం పుల్లయ్య మంగళ్య షాప్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఎన్నికల్లో మహిళాల ఓటర్లను ఆకట్టుకునెందుకా? మరోదానికే అన్న విషయం పై బాచుపల్లి పోలీస్ లు దర్యాప్తు చేపట్టారు.అదేకాక నిన్న సాయంత్రం మెట్టుగూడ ఆలుగడ్డ బావి ప్రాంతం లో పోలీస్ తనికీలు చేస్తుండగా గుర్తు తెలియని వాహనం కానిస్టేబుల్ మహేష్‌ని డీకొట్టి పారిపోయారు. సంఘటన స్థలం నుంచి మహేష్‌ని వైద్యం కోసం హాస్పిటల్ కి తరలించారు. ఇతర పంపిణి చేసేడుకు ఈ సరకును నగరానికి తీసుకువచ్చారని పోలీస్లు తెలిపారు. ఒక లారీ లోడ్ పట్టు చీరలను స్వాదీనం చేసుకున్నారు,తర్వాత వాహనం నెంబర్ ఏపీ16టీ యు 3280 లారీ ని సీజ్ చేశారు.



## కోడ్ ఉల్లంఘించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే ఓట్ల కోసం క్రైస్తవులను ప్రలోభ పెట్టేందుకు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారు. నారాయణఖేడ్ లో చర్చిని నిర్మించి ఇస్తామని స్వయంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ కు ముందు రోజు వరకు వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోడ్ ప్రారంభమయ్యాక కూడా ప్రలోభ పెట్టే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప దుయ్యబట్టారు. బిజెపితో వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.



## గెలిపించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

**డీకంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం**

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు వచ్చే రోజుల్లో అభివృద్ధికి మరోమలుపు అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు. నమస్తే నవనాథ పురం కార్యక్రమంలో భాగంగా బుధవారం డీకంపల్లి గ్రామంలో "ప్రజాశీర్వాద యాత్ర" నిర్వహించారు. ఆయన డీకంపల్లిలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి గ్రామంలోకి అడుగు పెట్టిన జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తమ అభిమాన నేతకు బ్రహ్మ రథం పట్టారు. యువకులు వందలాది మంది బైక్ ర్యాలీ చేసి జీవన్ రెడ్డి కి స్వాగతం పలికి కేరింతలు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, పలు కుల సంఘాలు, ప్రజా సంఘాల పెద్దలు జీవన్ రెడ్డిని సత్కరించారు. అనంతరం జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిపారు. గ్రామపంచాయతి భవనానికి కొనుగోలుకు నిర్మాణానికి అభివృద్ధి నిధులు అందాయి అని జీవన్ రెడ్డి డీకంపల్లి గ్రామ ప్రగతి నివేదికను ప్రజలకు వివరించారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## నేడు కల్వరీ చర్చి పాస్టర్ ఉపవాస దీక్షల ముగింపు

**ముగింపు సభకు ఏర్పాట్లు పూర్తి, భారీగా తరలివస్తున్న క్రైస్తవులు**

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి, సోమగూడెం రహదారి మధ్యలోని కల్వరీ చర్చి పాస్టర్ ప్రవీణ్ 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం సాయంత్రం జరిగే సభకు అన్ని ఏర్పాట్లను చర్చ్ నిర్వాహకులు పూర్తి చేశారు. ప్రతి ఏడాది ప్రవీణ్ పాస్టర్ 50 రోజులు ఉపవాస దీక్షలు చేపడుతారు. ఈ ఏడాది 11వ ఉపవాస దీక్షల ముగింపు సభకు క్రైస్తవులు ఒక రోజు ముందుగానే సభ వద్దకు భారీగా చేరుకుంటున్నారు. ఉపవాస దీక్షలకు ప్రత్యేకత ఉండడంతో ఈ సభకు మంచిర్యాల జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశ నలుమూలల నుంచి క్రైస్తవులు సుమారు 2 లక్షల మంది హాజరవుతారని కల్వరీ చర్చి నిర్వాహకులు తెలిపారు. భారీగా ప్రజలు తరలివస్తుండడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.



## ఆశీర్వదించండి, అభివృద్ధి చేస్తా ప్రియదర్శిని మేడి

**నకిరేకల్ విశాలభారతి:** నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా అని బిఎస్పి పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. చిట్యాల శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై వివక్షత చూపుతుందన్నారు.రాష్ట్రంలో పాలు దొరుకుతాయో లేవు కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుందని విమర్శించారు. యువతను మద్యానికి బానిసలుగా చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులుగా మారేలా చేస్తున్నారని మండిపడ్డారు. నేను బి ఎస్ పి అభ్యర్థిగా పోటీలో ఉన్నానని ప్రజలు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే, నేను మీకు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతానని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోగు శేఖర్, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మున్సిపల్ అధ్యక్షులు అవిరెండి ప్రశాంత్, యోగి, మహేష్, ఉదయ్ బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రచారంలో దూసుకెళ్తున్న 'డాక్టర్ సంతోష్'

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం
- సంతోష్ కి నీరాజనాలు పలుకుతున్న ప్రజానీకం
- పినపాక నియోజకవర్గంలో జనంతో మమేకం

**మణుగూరు, విశాల భారతి :** పినపాక నియోజకవర్గం లో టీపీసీసీ నాయకుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకెళ్తున్నారు. తనని ఆశీర్వదిస్తే రాబోయే ఐదేండ్లలో నియోజకవర్గాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతానని, మద్దతుని కూడగడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని తనను మీ బిడ్డగా,విద్యావేత్తగా ఆదరించి గెలిపిస్తే రాష్ట్రంలోనే పినపాక నియోజకవర్గాన్నీ అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని, అదేవిధంగా రోజురోజుకీ కొన్ని వేలమంది అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఎక్కువ అవ్వడంతో పినపాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం పెరుగుతుంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులతో పాటు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా ఫేస్బుక్ ,వాట్సాప్ , ట్విట్టర్ లను వేదికగా చేసుకుని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఎవరి ఫేస్బుక్ వాట్సప్ స్టేటస్ చూసిన డాక్టర్ సంతోష్ కుమార్ ఉండటం గమనార్హం. సంతోష్ కుమార్ పినపాక నియోజకవర్గం లో యువతలో మంచి ఫాలోయింగ్ పెంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీలను నిరుద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యతను బట్టి యువత సంతోష్ కుమార్ వెంటే అంటున్నారు. నియోజకవర్గం లోని యువత ఆయా ఫోటోలు ఆడియో వీడియోలు లైకులు షేర్లతో అన్ని గ్రూపుల్లోనూ ప్రచారాలు హోరాహోరీగా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి నేరుగా ఓటర్ నీ కలిసి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలను, పేద బడుగు బలహీన వర్గాల అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు. బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతన్నలకు న్యాయం జరగాలన్న రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలన్న, యువతకి మంచి భవిష్యత్తు ఉండాలన్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని తన రాజకీయ వ్యూహరచనతో అన్ని పార్టీల కంటే ముందుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొంటుందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన పార్టీగా మిగిలిపోతుందని, తెలంగాణ ప్రజలు అధికార పార్టీని ఓడించడానికి, కెసిఆర్ పాలనను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల కష్టాలు తీరుతాయని, పేద ప్రజలకు ఉపాధి కల్పించడంలో కేసీఆర్ పాలన విఫలమైందని యువతకి ప్రతి ఒక్క ఓటరుకి వివరిస్తూ తన ప్రచారాన్ని మెరుపు వేగంతో ముందుకు వెళ్తున్నారు.



## కొండాపురంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- ఆరు గ్యారంటీ స్కీమ్స్ పై గడప గడపకు వెళ్లి అవగాహన
- హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని గెలిపించుకుందామని పిలుపు







**తొర్రూరు, విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. నియోజక వర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాలతో 'గడప గడపకు కాంగ్రెస్.. పల్లె పల్లెకు ఝాన్సమ్మ' కార్య క్రమంలో భాగంగా కొండాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ స్కీమ్‌ల గురించి ప్రజలకు వివరించారు. ఎక్కడైనా పాలకులు మారితేనే అభివృద్ధి జరుగుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి ఝాన్సీరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖదీర్, రాధారపు రాజు, మహమ్మద్ ఖాదర్ పాష, గాదె రమేశ్, రామగిరి వెంకన్న, ఎనగందుల భరత్, అనబత్తుల నరేష్, ఎనగందుల యుగేష్, గాదె యాకన్న, గాదె ఉప్పలయ్య, అంగిరవికల మధుకర్ , ఎనగందుల నరేష్ , దొనగాని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ పండుగ

**ఆర్మూర్, విశాల భారతి:** బుదవారం ఆర్మూర్ పట్టణంలోని పిస్సా మల్లన్న ఆలయం వద్ద టేక్నోసాఫ్ట్ కంప్యూటర్స్ సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించామని టెక్నో సాఫ్ట్ సంస్థ చైర్మన్ జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీ జీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేధన్ గుజరాతి మాట్లాడుతూ ఆశ్వయుజ మాస శుద్ధ పౌద్యమి నుండి తొమ్మిది రోజుల ముందు బతుకమ్మ పండగను (సద్దుల పండుగ )ను యావత్తు తెలంగాణ వ్యాప్తంగా మహిళలు ఎంతో ఉత్సహంగా, ఆనందంగా, అంగరంగా వైభవంగా చేస్తూ ఘనంగా అడి పాడారు. తెలంగాణ మహిళలకు లయన్ నివెదన్ గుజరాతి బతుకమ్మ పండగ ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కంప్యూటర్ ఫాకల్టీ ఈశ్వరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యం ఆలస్యంగా తగ్గుతాయనేది అపోహ



డాక్టర్ సంధ్యారాణి

**సైదాపూర్, విశాల భారతి :** సాధారణ వైద్య పద్ధతులతో పోలిస్తే ఆయుర్వేదంలో అనారోగ్య సమస్యలు చాలా ఆలస్యంగా తగ్గుతాయనే అపోహ ఉందనీ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది నిజం కాదు. ఇంగ్లీషు మెడిసిన్‌తో పాటు ఆయుర్వేదం వైద్యంతో కూడా వేగంగా రోగాన్ని నయం చేయొచ్చు. త్వరగా తగ్గవని కొందరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎక్కువ ఆయుర్వేదం వైద్యానికి వస్తుంటారు. ఆయుర్వేదం మందులు వాడితే వేడిచేస్తుందనే అపోహ కూడా ఉంది. ఇది నిజం కాదు. అది శరీరతత్వం, రోగ నిరోధక శక్తిని బట్టి ఉంటుంది. అంతే తప్ప వేడి చేస్తాయనేది అపోహ మాత్రమే. పూర్వకాలంలో మన పూర్వీకులు మన ఇంటి పరిసరాలు, వంటింట్లో ఉండే ఔషధాలను వాడే రోగాలను నియంత్రించుకునే వారు. ఇప్పుడు కూడా అలాగే చేయటం ద్వారా నయం చేసుకోవచ్చు. మన ఆహారంలో పండ్లు, తాజా కూరగాయలు, నెయ్యి, మజ్జిగ, నువ్వులు వంటివి తీసుకోవాలని వ్యాధిగ్రస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వామి మహిళలు తగితరులు పాల్గొన్నారు.



# దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ పాలన

- ఎన్నికల్లో టూరిస్టుల్లా వచ్చే వారిని నమ్మ వద్దు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, విశాల భారతి:** అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివాలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామీ దేవాలయంలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తో పాటు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి అభిషేకాలు చేశారు. గ్రామంలోని తిరుపతమ్మ దేవాలయం, గంగమ్మ తల్లి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వాడవాడల ప్రగతియాత్రను చేపట్టారు. వీదుల్లో మహిళాలు స్వాగతం పలకగా పలువురు మహిళలు హారతులతో ఆశీర్వదించారు. ప్రగతి యాత్రను ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుంది అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత తమదేనన్నారు, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించడం జరుగుతుంది అని అన్నారు. గొండ్రియాల గ్రామంలో వివిధ అభివృద్ధి, సంక్షేమం పథకాల కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామంలో కోట్ల రూపాయలతో చెక్ డాం నిర్మించామని, తమ్మర నుండి గోండ్రియాల వరకు రోడ్డు, పశువుల హాస్పిటల్ నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మోసపోతామని మన ఓట్లుతో గెలిచి అందుబాటులో లేకుండా పోయే, ఎన్నికల్లో టూరిస్ట్ మాదిరిగా వచ్చేవారిని నమ్మవద్దు అని తెలిపారు. మన సమస్య చెప్పుకోవాలంటే ఢిల్లీకో, బెంగళూరుకో వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. మోసపోతే గోసా పడతామని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో పోరాటల గులాబీ జెండా ఎగరేస్తామని తెలిపారు. కోదాడలో అత్యధిక మెజారిటీతో గెలిపించి కెసిఆర్ కు కనుక ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

- అందరూ ఎలక్షన్‌కోడ్‌పాటించాలి
- సూర్యాపేట ఎస్పీ రాహుల్‌హెగ్డే

**మునగాల, విశాల భారతి:** ఎన్నికల నిర్వహణ, భద్రత చర్యలు పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ బుధవారం మునగాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంభందించి ప్రణాళికను, ఎన్ఫోర్స్మెంట్ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కలకోవ, నారాయణపురం, జగన్నాధపురం, నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల చరిత్రను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మానిటరింగ్ చేయాలని, సమస్యలను సృష్టించే వారిని ఎన్నికల నియమావళి ప్రకారం ముందస్తు బైండోవర్ చేయాలి అని తెలిపారు. గ్రామాలలో శాంతియుత వాతావరణం ఉండేలా యువతకు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పరిస్థితులు అదుపులో ఉంచాలని ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య సమాజంలో ఎన్నికల నిర్వహణ అనేది అత్యంత ప్రధాన్యమైనది, ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల ప్రవర్తనా నీయమ నిభందనలకు లోబడి నడుచుకోవాలి అని అన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలు ప్రేరేపించినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ వెంట డీఎస్పి ప్రకాష్, సీఐ వీర రాఘవులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్కింగ్‌జర్నలిస్టులందరికీ ఎలక్షన్‌పాస్‌లు ఇవ్వాలి

- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి



**సూర్యాపేట , విశాల భారతి:** రాష్ట్రంలో నిర్వహించబోయే శాసనసభ ఎన్నికల కు సంబంధించిన సమాచారాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడానికి కావలసిన గుర్తింపు కార్డులను (ఎన్నికల పాస్ లను) వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేవలం బస్సు పాసులకు మాత్రమే పరిమితమైన అక్రిడేషన్ కార్డులను అన్నింటికీ ముడిపెట్టి వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఫీల్డ్ అనుభవం లేకుండా వర్కింగ్ లో లేకుండా రాజకీయ రంగాల్లో వ్యాపారాలలో ఉన్నటువంటి వారు సైతం జర్నలిస్టుగా ఎలాంటి అర్హత లేని వారు కూడా అక్రిడేషన్లు కార్డులు తీసుకున్నారని అలాంటి వారికి పాసులు ఇస్తారా?లేదా వర్కింగ్ లో ఉన్నవారికి పాసులు ఇస్తారా ?అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చిన్న విషయానికి పెద్ద రాద్ధాంతం చేయకుండా వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎన్నికల వార్తల కవరేజీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని లేని పక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. ఎన్నికల పాసులు ఇవ్వని ప్రాంతాలలో వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరూ ఆయా ప్రాంత జిల్లా కలెక్టర్లకు ఈ సమాచారం అందించాలని అవసరమైతే అందరూ ఏకమై కలెక్టరేట్ కార్యాలయాల ఎదురుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# నడిగూడెం కాలేజీలో బతుకమ్మ వేడుకలు

**నడిగూడెం, విశాలభారతి:** నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం స్థానిక సాగర కాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని కాపాడి - రైతుని రక్షించండి

- మీ మేనిఫెస్టోలో రైతులకు సరైన హామీని ఇవ్వండి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు



**హుజూర్ నగర్, విశాల భారతి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల జాతర సాగుతున్న తరుణంలో రైతుల రక్షణ కోసం మాత్రం ఏ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వలేదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరావు అన్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు మేకల కనకరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల జాతర ఊపందుకుందని అన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మరోసారి జోరు అందుకుంది అని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే రాజకీయ పార్టీలను రైతుల పక్షాన నిలబడి ప్రశ్నించాలని కోరారు. "వ్యవసాయాన్ని కాపాడండి రైతుని రక్షించండి" అని నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక కాలంలో 5.1 కోట్లకు టన్నుల ఆహార ఉత్పత్తులు నేడు 32 కోట్ల టన్నులు పెరిగిన నాడు లేని ఆకలి ఆత్మహత్యలు నేడు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నేడు ఆకలి రాజ్యములో 125 దేశాల్లో 111వ స్థానమే గాక దేశంలో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రకారం 19.40 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు అని అన్నారు. రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత లేకపోవడంతో ప్రతి సంవత్సరం రైతులు తమకు కావలసిన 2.25 లక్షల కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులు అన్ని పూడికలతో నిండిపోతున్నాయి అని అన్నారు. లిఫ్టుల నిర్వహణ ప్రభుత్వం చేపట్టాలని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. హుజూర్ నగర్ ప్రాంతంలో తరువు అదనపు తూకం ఎంఎస్పీతో కొనుగోలు లేకపోవడంతో ఎకరానికి 15,000 రూపాయలు రైతులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలను కూడా నేటికీ అమలు చేయకుండా రైతులను నట్టేట ముంచిందని వారన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ సగం మంది కూడా రుణమాఫీ జరగలేదని అన్నారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలు వారి మేనిఫెస్టోలో రైతులకు సరైన హామీ ఇచ్చి అమలు చేయాలని కోరారు. రైతుల రక్షణకు మీ ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చేస్తారో ప్రకటించాలని లేదా మిమ్మల్ని నిలదీసేదాకా రాకండి అని అఖిల భారత రైతు కూలీ సంఘం హెచ్చరిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, డివిజన్ నాయకులు నాగయ్య, మీసాల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి వెంకన్న, సరోజన, లక్ష్మి, రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల పరిశీలన

- ప్రశాంతంగా కౌంటింగ్ జరిగేలా చర్యలు
- సూర్యాపేట కలెక్టర్‌ఎస్‌వెంకట్‌రావు

**సూర్యాపేట, విశాల భారతి :** సూర్యాపేట లోని మార్కెట్ యార్డ్ నందు గల నాలుగు నియోజక వర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ వెంకట్రావు బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక ,ఏ. వెంకటరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, కౌంటింగ్ వచ్చు సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, కౌంటింగ్ ఏజెంట్ల కు సంబంధించిన వాహనాల నిలుపుటకు పార్కింగ్ స్థలం, మీడియా రూమ్ ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీర బ్రహ్మచారి, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి నాగభూషణం, డిఎం మార్కెటింగ్ శర్మ,డిఎంసి సప్లై రంపతి, ఎలక్షన్ సూపరిడెంట్ శ్రీనివాసరాజు,డిటి వేణు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బీఎస్పీ మండల ఆఫీస్‌ను ప్రారంభించిన వట్టె జానయ్య

**సూర్యాపేట, విశాలభారతి :** చివ్వెంల మండలం బీబీ గూడెం గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ నూతన కార్యాలయంను బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ప్రతి మండలం పాత్ర కీలకమని తెలిపారు. విస్తృతస్థాయిలో సూర్యాపేట నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం నుండి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన రాజు, మండల ఇన్చార్జ్ సురేష్ యాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ సైదులు యాదవ్, నాగయ్య యాదవ్, మధు, వెంకటేష్, నాగరాజు యాదవ్, గ్రామ ప్రజలు, పార్టీ శ్రేయోభిలాషులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ రాజ్య స్థాపనకు బహుజనులు ఏకం కావాలి

- సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**సూర్యాపేట, విశాలభారతి :** బహుజన రాజ్య స్థాపనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్ర కులాలలోని పేదలంతా ఏకం కావాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్టుగా రాజ్యాధికారం సాధించిన నాడే బహుజనుల బతుకులు మారతాయని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. రాగం సైదులు, ఆరె గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు అవు దొడ్డి మహేష్ ఆధ్వర్యంలో పిల్లలమర్రి, ఆరెగూడెం గ్రామాల నుండి దాదాపు 200 మంది బహుజన్ సమాజ్ పార్టీ లో బుధవారం సూర్యాపేట బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలని సూర్యాపేట నియోజకవర్గం నుండి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని గడీల పాలనను అంతం చేయడానికి సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీశైలం,మోదాల జానయ్య, పిల్లలమర్రి ఆరెగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు

- నల్గొండ ఎస్పీ అపూర్వ రావు
- అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ తనిఖీ

**నల్లగొండ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా యస్.పి అపూర్వ రావు ఐపిఎస్ తెలిపారు.అడవిదేవుల పల్లి టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను యస్.పి సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జిల్లాలో వాహన తనిఖీలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై అక్రమ రవాణా, ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు ప్రజలు తీసుకెళ్ల వద్దని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే మద్యం, నగదు మరియు మాదక ద్రవ్యాలు లాంటి అక్రమ రవాణా చేయకూడని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి,రూరల్ సిఐ సత్యనారాయణ యస్. ఐ హరిబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నూతనకల్, విశాల భారతి :** మండలం పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ పథకాలుగా మారాయి అని నూతనకల్ మండలం లోని అని గ్రామలలో రోడ్ల పరిస్థితి బాగోలేదని, దళిత బంధు, బీసీ బందు, బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ ఎక్కడ జరగడంలేదని జరిగినచోట పారదర్శకంగా జరగడంలేదని, మేనిఫెస్టోలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని బిఆర్ఎస్ పార్టీ కాపీ కొట్టిందని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు జలగం గౌతమ్ గౌడ్, కొంగల నరేష్ యాదవ్, శీలం మధు గౌడ్, అనంతుల విజయ్, చిర్ర మహేష్ ,వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 23న దసరా వేడుకలు జరుపుకోవాలి

- వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శంకర మూర్తి

**సూర్యాపేట, విశాల భారతి :** విజయదశమి పర్వదినంపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు వద్దని ఈనెల 23న సోమవారం విజయదశమి పండుగను జరుపుకోవాలని తెలంగాణ విద్వత్ సభ నిర్ణయించినట్లు వైదిక బ్రాహ్మణ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మంత్రమూర్తి శంకర మూర్తి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22న ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి 23వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే శ్రవణ నక్షత్రము ఉన్నందున సోమవారము దశమి మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. శాస్త్రానుసారంగా సోమవారం నాడు అపరాహ్నము నుంచి సూర్యాస్తమయం వరకు శ్రవణ నక్షత్రంతో కూడిన దశమి ఉన్న కారణంగా అక్టోబర్ 23వ తేదీ సోమవారమే దసరా పండుగ శాస్త్ర సమ్మతం అన్నారు. తెల్లవారితే శ్రవణ నక్షత్రము దశమి తిథి లేనందున టిటిడి, ఇంద్రకీలాద్రి విజయవాడ, వరంగల్ భద్రకాళి దేవాలయం, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వారు ఈనెల 23వ తేదీన సోమవారం దసరాను జరుపుతున్నారని ప్రజలంతా 23న దసరా పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైదిక జిల్లా బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి పులి అచ్యుతరామ శర్మ పట్టణ వైదిక బ్రాహ్మణ సంఘం కార్యదర్శి యల్లంభట్ల రమేష్ శర్మ మరియు నాగయ్య శాస్త్రి మంత్రమూర్తి లక్ష్మణ శాస్త్రి పులి హరిప్రసాద్ శర్మ అరిపిరాల జనార్ధన్ శర్మ యు ఇరువంటి శివరామ కృష్ణ రెంటాల సతీష్ శర్మ తేరాల కిషోర్ శర్మ కృష్ణ మూర్తి శర్మ మంత్రమూర్తి ప్రసాద్ శర్మ జునూతల వశిష్టా శర్మ విశ్వేశ్వర శర్మ వెంకటాచార్యులు దుర్గా ప్రసాద్ శర్మ దరూరి సంతోషాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచ

- దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమే
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సుదర్శన్ రావు



**సూర్యాపేట, విశాలభారతి :** ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది ఎర్ర జెండా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. బుధవారం సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల భాగంగా రెండవ రోజు విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన శిక్షణ తరగతులలో భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధిస్తూ ఆయన మాట్లాడారు.ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయంగా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలనిడిమాండ్ చేశారు. ఇరు దేశాల ఘర్షనుల మూలంగావేలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారనిఅన్నారు.యుద్ధం ఇలాగే కొనసాగితే మరింత మరణ హోమం జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నబిఆర్ఎస్ ను ఓడించాలనిపిలుపునిచ్చారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదు కానీ కొత్త హామీలు మాత్రం ఇవ్వడందుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారం లో కి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న నేటికీ కోటి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటాను వెంటనే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తానుసారంగా ధరలను పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు చట్టాలు రద్దు చేయాలని రైతాంగం ఏడాది పాటు ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధాని, అంబానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుటుంబ పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కెసిఆర్ నిజస్వరూపం తెలిసిన పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలో చేరడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికల్లో వామ పక్షాలు, కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తామన్నారు.

**పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం**

సిపిఎం పార్టీ జిల్లా శిక్షణ తరగతులలో భాగంగా మధ్యాహ్నం పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే క్లాసును సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య బోధించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు,పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, గ్రామ శాఖ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం క్రీడాకారుల ఎంపిక

**భద్రాచలం, విశాల భారతి:** ఈనెల 21వ తేదీన హైదరాబాద్ లోని షేక్ పేటలో జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి 8 మంది క్రీడాకారులు ఒక క్రీడాకారిని ఎంపికైనట్లు సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొంది బంగారు పథకాలు సాధించిన వారిని వచ్చే నెలలో బెంగళూరులో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు అర్హత పొందుతారని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు లాయర్ తిరుమలరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్అధ్యక్షులు, టి వసంతరావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఈ ఎంపిక పట్ల, పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ఈవీఎంల భద్రతపై కలెక్టర్ సూచనలు

- చండూరులో డిస్ట్రిబ్యూటరీ సెంటర్ పరిశీలించిన ఆర్వీ కర్ణన్

**చండూర్, విశాల భారతి :** చండూరు మండల కేంద్రంలోని డాన్ బోస్కో జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వీ కర్ణన్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్లో చేయవలసిన ఏర్పాట్ల గురించి.అధికారులకు పలు సూచనలు చేశారు సెంటర్లో ఉన్న గదులను పరిశీలించి ఈవీఎంల భద్రత దృశ్య చేపట్టవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు,అనంతరం చండూరులో ఏర్పాటుచేసిన నూతన ఆర్డీవో కార్యాలయంను పరిశీలించారు.ఆయన వెంట ఆర్డిఓ దామోదర్ రావు తాసిల్దార్ రవీందర్ రెడ్డి,దీపక్ శ్రీజన్,డిపిఆర్ఓ శ్రీనివాస్,ఏ ఈ రమేష్,మున్సిపల్ కమిషనర్ వెంకట మణి కరణ్,మండల సర్వేర్ అనిత, చండూరు ఎస్సై ఉప్పు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ లావాదేవీల పై ఇంటలిజెన్స్ కమిటీ డేగ కన్ను

- బ్యాంకు లావాదేవీల పరిశీలనకు ప్రత్యేక సెల్ ఏర్పాటు
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి :** బ్యాంకు లావాదేవీల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే బికేతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీల పై ప్రత్యేకంగా పెట్టాలని ఎల్డిఎం బాపూజీకి తెలిపారు కలెక్టరేట్లో డిజిటల్ లావాదేవీల పరిశీలనకై ఎస్బిఐ కెనరా బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఏపీజీవీబీల బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు బ్యాంకు ఖాతాలలో ఏదైనా అధిక మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం కానీ ఇతర ఖాతాలకు ట్రాన్స్ఫర్ చేయడం కానీ జరిగినచో ఎమ్మటే వివరాలు జిల్లా ఎన్నికల అధికారికి తెలపాలని ఎల్ డి ఎం బాపూజీకి తెలిపారు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఇసిఐ తెలిపిన 25 రకాల వస్తువులు పై జిఎస్టి చెల్లించి, బిల్లు కూడా ఉండి, పెద్ద మొత్తంలో వస్తువులను రవాణా చేస్తున్నట్లయితే తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారికి తెలుపవలసిందిగా అధికారులకు సూచించారు. కమర్షియల్ టార్చ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఇన్కమ్ టాక్స్ అధికారులు పట్టణంలో అనుమానం ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక రైలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏడు ఇంటర్ పోస్టు చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ ,ఫారెస్ట్ అధికారులు 24 గంటలు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్. ఎ.వేంకట రెడ్డి ,అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిసిఓ శ్రీధర్, సిటిఓ యాదగిరి ,ఎక్సైజ్ సి ఐ,ఎల్ డి ఎం బాపూజీ ,ఎంసీఎంసీ నోడల్ అధికారి డీఎఫ్ఓ సతీష్ కుమార్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## చండూర్ డాన్ బోస్కో కాలేజీలో బతుకమ్మ సంబరాలు

**చండూరు, విశాల భారతి:** స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరీ రెడ్డి మాట్లాడుతూ ,తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంతో విశేషమైనదని, బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడి పడి ఉన్నదని, ప్రకృతి లోని పుష్పాలను దైవంగా భావించడం, ఈ బతుకమ్మ తెలంగాణ తెలుగు ప్రజలందరకు సంతోషాలను ప్రసాదించాలని,జీవితాలు ఆనందంగా ఉండాలని కొని యాడారు .ఈ సందర్భంగా కళాశాల విద్యుర్థిని, విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆనందంగా నృత్యాలను ప్రదర్శించారు.ఈ కార్య క్రమం, రమేష్, వినోద్ కుమార్,శ్రీనివాస్,క్రిష్ణయ్య,మహమూద్,కిరణ్ కుమార్, అనిత,మాధురి,సోమేశ్వరి విద్యార్థిని,విద్యార్థులందరు పాల్గున్నారు.



## ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

- మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట , విశాలభారతి :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేట్ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ తో నియోజక వర్గాల నుండి ఏడుగురు చొప్పున వచ్చిన 28 మంది పి.ఓ (ఏ.సి. ఎల్. ఎం.టి.)లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 27,28 తేదిలలో తదుపరి నాలుగు నియోజక వర్గాల ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ పొందిన పి.ఓ లు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన అంశాలు 17ఎ, క్లోజ్ బటన్, పోలింగ్కు ముందు రోజు పిఓలు ఏపీవోలు జాగ్రత్తగా ఉండాలని పోలింగ్ బూతులలో ఓటు వేయడానికి వచ్చిన ప్రజాప్రతినిధులు బ్యాలెట్ బాక్స్ పక్కనే ఫోటోలు వీడియోలు ఇలాంటివి అనుమతించవద్దని పోలింగ్ నిర్వహణ క్రమ పద్ధతిలో జరగాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు ముఖ్యానంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, మాక్ పోలింగ్ విధానం, ఎన్నికల ఫామ్స్ నింపే విధానం, నమూనా ఈవీఎం లపై శిక్షణ అలాగే మాక్ పోలింగ్ విధానం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తదుపరి ఇక్కడ శిక్షణ పొందిన పి.ఓ లు ఆయా నియోజక వర్గాలలో పి.ఓ 1374 మంది, ఓ .పి.ఓ 5365 మంది అలాగే 1201 మంది బి .ఎల్.ఓ లకు ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై పూర్తి స్థాయి శిక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పి.ఓ సాంబి రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**జఫర్ గడ్, విశాల భారతి :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్గడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్ర నరేష్ అధ్యక్షతన,సర్పంచ్ పొన్నాల జ్యోతి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జి ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొన తిమ్మాపూర్ బూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో భాగంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని గ్రామంలోని పార్టీ కార్యకర్తలు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి.సంక్షేమ పథకాల లబ్ధిదారును స్వయంగా కలిసి మాట్లాడాలని అన్నారు.తొమ్మిదిన్నరేండ్ల పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఏ రంగంలో చూసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ లోని ఇంచార్జ్ లు పెండ్లి స్వామి, గాదరి బాబు,మినుకురి తిరుపతి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కూస రాఘవులు,బక్కం రాజిరెడ్డి, పెండ్లి యాదగిరి,కొడిమల సురేష్,చిక్కుడు రామచంద్రు సందీప తదితరులు పాల్గొన్నారు.



## సైదన్న' కావాలో.. 'ఉత్తమ్‌సార్' కావాలో ఆలోచించండి

- హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**నేరేడుచర్ల , విశాల భారతి:** ఉత్తమ్ సార్ కావాలో,సైదన్న కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రము లో నేరేడుచర్ల మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశానికి అగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతుగా 100 ఓట్లు వేపించడానికి బాధ్యతలు తీసుకోవాలని అన్నారు.నాయకులకు కార్యకర్తలకు,బూత్ కమిటీ సభ్యులకు వారు చేయాల్సిన విధానం తెలిపి వారి బాధ్యతలు అప్పజెప్పి దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారం చేయాలని అన్నారు.పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది ని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని,రైతులకు అండగా ఉండే ప్రభుత్వం ఒక్క బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ఐదేండ్లకు ఒకసారి ఎన్నికల అప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడిగే వారిని నమ్మొద్దని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నుంచి బ్రోకర్లు, పైరవీకారులకు చేయి ఆడక, మింగుడు పడక వెళ్ళిపోతున్నారని,వారు అన్ని దొంగ ప్రచారాలు చేస్తరని అవన్నీ నమ్మొద్దని అన్నారు. సీఎం కేసీఆర్ నమ్మి పంపిండని ఆయన మాటకు కట్టుబడి వమ్ము చేయకుండా నిజాయితీగా పని చేసినాని, నిత్యం ప్రజల మధ్యలో ఉండి పని చేస్తున్నానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చాలా బలంగా ఉన్నామని, అలాగే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి భారీమెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. రైతులకు పంట పెట్టుబడి సాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా,కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు.హుజుర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ,నిబద్ధతతో హుజుర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని అన్నారు. నియోజకవర్గం లో మరోసారి గులాబీ జెండా ఎగురవేసి, మన సత్తా చూపించాలని అన్నారు. అంతేకాకుండా అక్టోబర్ 31న జరిగే సీఎం కెసిఆర్ గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.



## వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

**భువనగిరి టౌన్ , విశాల భారతి :** భువనగిరి పట్టణంలో స్థానిక వివిధ వార్డుల నుండి 1 మరియు 15, (అర్బన్ కాలనీ) వార్డ్ లకి చెందిన 40 మంది యువత బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది, ఎమ్మెల్యేచేసిన అభివృద్ధికి ఆకర్షితులై అర్బన్ కాలనీ వాసుల చిరకాల కోరిక ఆ వార్డుల అభివృధి మరియు "రహదారి" సమస్య నెరవేరడం తో రాబోయే ఎలక్షన్స్ లో ఎమ్మెల్యే వెంటే ఉండి తిరిగి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటాం అని ఎమ్మెల్యే తో పార్టీ కండువా కప్పుకోడం జరిగింది .ఈ కార్యక్రమంలొ మున్సిపల్ ఛైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు కొల్పుల అమరేందర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , నాయకులు కుశంగల్ల రాజు , జాంగీర్ , కడారి వినోద్ ఇట్టబోయిన గోపాల్, నాకోటీ నగేశ్ పట్టణ యూత్ అధ్యక్షులు పెంట నితీష్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, శివ, అజయ్,రాహుల్ , ఇండ్ల శ్రీను తదతరులు పాల్గొన్నారు




## న్నికల నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- సీఐ రవీందర్

**అశ్వాపురం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నికల నియమాలని పాటించాలని సీఐ జి. రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ రమాదేవి అధ్యక్షతన ఎన్నికల నియమాలు పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, సోషల్ మీడియా మీద పోలీస్ శాఖ నిఘా ఉంటుందని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ మీద చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఆర్ ఐ లు, ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరిగంటి బిక్షమయ్య, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఎంహెచ్ది రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం

**భువనగిరి టౌన్ , విశాల భారతి**: భువనగిరి యాదాద్రి జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశం భునగిరి పట్టణంలోని విశ్వకర్మ హాస్టల్ భవనం నందు జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ కొండపర్తి బాలా చారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పెళ్లిల సీజన్ కావడంతో స్వర్ణకార వృత్తి చేసుకునే కార్మికులు వ్యాపారులు ఈ ఎలక్షన్ కోడ్ పడ్డ నాటి నుండి నగదు రూపేనా గాని మరియు ముడి సరుకు గాని వెండి బంగారం వస్తువులుతో మార్కెట్కు వెళుతున్న సందర్భంలో అధికారుల నుండి నానా నరకయాతన అనుభవిస్తున్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా అధికారులు స్పందించి మా స్వర్ణకార కార్మికులను వ్యాపారస్తులకు వెసులుబాటు కలిగించాలని చెప్పి ఈ సందర్భంగా కోరడం జరిగింది విశ్వకర్మ త్యాగాల తోటి సాధించిన తెలంగాణలో విశ్వకర్మలకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి తంగళ్లపల్లి గిరిధరచారి మరియు జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు కీసరి శ్రీకాంత్ కొల్లోజు రఘు బేతోజు సత్యనారాయణ శాస్త్రి దేవేంద్ర చారి శ్రీనివాసచారి వెంకటనారాయణ చారి సిద్దిరాజు చారి తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ బహుజన భరోసా..

- పది ప్రధాన హామీలతో మేనిఫెస్టో
- జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్

**గరిడేపల్లి, విశాల భారతి :** బహుజనులకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో పది ప్రధాన హామీలతో కూడిన మేనిఫెస్టో బీఎస్పీ పెట్టిందని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇంఛార్జి రాపోలు నవీన్ కుమార్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం లో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం లో పది ప్రధాన హామీలతో మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని వీటిలో యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, భూమిహక్కుకు పెద్ద పీట,చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పేరిట మహిళలకు ఉచిత వాషింగ్ మెషిన్ లు,రైతులకు ఉచిత స్మార్ట్ఫోన్లు ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ఉన్న 3.91 కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు ఈ బహుజన భరోసా అని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో హుజుర్నగర్ నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ జండా ఎగరావేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల మండల అధ్యక్షులు తక్కెళ్ళ నాగార్జున,గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు బొజ్జ పవన్, అమవరపు ప్రేమ్ కుమార్,పిట్ట సతీష్,మచ్చ రవి,పిట్ట రాజు రాకేష్ గోపి రేవంత్ వేణు రాజేష్,కిషోర్,వీరేందర్ గురేష్ వినోద్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలు
# చిట్టానే బీఆర్ఎస్ మేనిఫెస్టో

- కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రె డ్డి



**భువనగిరి టౌన్, విశాల భారతి :**భువనగిరి కాంగ్రెస్ పార్టీ బీఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో మీద మాట్లడిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 ఏండ్లు అయిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేని చరిత టీఆరెఎస్ పార్టీది.400 లకు గ్యాస్ సిలిండర్ అంటున్న కేసీఆర్ ఈ పదేండ్ల లోఎందుకుఅమలుకాలేదు. మొన్నటికి మొన్న వికలాంగుల పెన్షన్ ను 3016 నుండి 4016 చేసిన కేసీఆర్ ఎందుకు 6,016 రూపాయలు ఇవ్వలేదు 2 నెలల కే వికలాంగుల పై ఇంత ప్రేమ ఎందుకు.రైతు బంధు పెంచుతా అన్న కేసీఆర్ రైతులకు వచ్చే సబ్సిడీలు ఎందుకు తొలగించారు.సన్న బియ్యం రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేస్తున్నాం అని పలుమార్లు చెప్పిన కేసీఆర్ తిరిగి సన్న బియ్యం ఇస్తా అని చెప్పే సమాధానం లో నిజమెంత. అంటే ఇప్పటి వరకు దొడ్డు బియ్యానే పంపిణీ చేస్తున్న అని ఒప్పుకోకనెఒప్పుకున్నారా2018 మ్యానిఫెస్టోలో 30లక్షల ఉన్న నిరుద్యోగులకు ఇస్తాను అన్న నిరుద్యోగ భృతి 3,016 రూ"లు ఇవ్వకుండా ఇప్పుడు 93 లక్షలు ఉన్న మహిళలకు 3000 రూ" భృతి ఇస్తాను అనడంలో ఎంత నిజం ఉంది.దళితుల కు ఇస్తా అన్న మూడు ఎకరాలు భూమి ఎక్కడఅమలు అయ్యాయికోడి,కుక్క,మేక,ఎక్కడ కట్టి వేయాలి ,అల్లుడు ఎక్కడ పడుకోవాలి అన్న మీరు అందరికీ డబల్ బెడ్ రూఅన్నారు.ఎన్ని లక్షల మందికి మీరు ఇచ్చిన హామీని నేరవేర్చారు.లక్ష రూపాయల రుణ మాఫీ అన్నారు.ఎంత మంది రైతులకు రుణ మాఫీ చేశారు.2017 లో అసెంబ్లీ సాక్షిగా రైతులకు 26 లేదా 28 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉచితంగాఇస్తాంఅన్నారు..ఎంతమందికిఇచ్చారుఇప్పుడమ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలేదు మీ ప్రభుత్వం లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్ని నోటిఫికేషన్ లు వేశారు, ఎన్ని పరీక్షలు నిర్వహించారు, ఎన్ని పరీక్ష ఫలితాలు వెలువడిన తర్వాత రద్దు అయ్యాయి, ఎంత మంది ఆత్మ హత్యలు చేసుకున్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి సమాధుల పై భవంతులు నిర్మించుకొని భోగ భాగ్యాలు అనుభవిస్తున్న సాగ నంపాలి

# పలువురిని పరామర్శించిన
# పారిజాత నరసింహ గౌడ్



**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 8వ వార్డుకి చెందిన పబ్బు నారాయణ,5వ వార్డుకు చెందిన తాటికొండ బాల నర్సమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న అంతటి పారిజాత నరసింహ గౌడ్ వారి పార్థీవ దేహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించి ఒక్కో కుటుంబానికి 5వేల చొప్పున 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి, కార్యదర్శి చిరగొని శ్రీశైలం, గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి బీఎస్పీ పార్టీ కి అవకాశం ఇవ్వం

- బహుజనుల తలరాతలు మారుస్తాం
- పినపాక నియోజకవర్గం ఇన్చార్జి ఆల్లెం కోటి



**మణుగూరు, విశాల భారతి :** గడపగడపకు బీఎస్పీ పార్టీ లో భాగంగా బుధ వారం నాడు మణుగూరు మండలం పగిడేరు గ్రామంలోbపినపాక నియోజకవర్గం ఇంచార్జ్ అల్లెం కోటి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తు పై గెలిచిన రేగా గాంతారావు టిఆర్ఎస్ పార్టీలోకి అమ్ముడుపోయాడని, వైయస్సార్ సిపిలో గెలిచిన పాయం వెంకటేశ్వర్లు అధికార పార్టీ వారికి అమ్ముడుపోయారని ఊసరవెల్లి సిగ్గుపడే విధంగా వారు కాకపోతే వీరు, వీరు కాకపోతే వారు మరోసారి మోసం చేయటకు సిద్ధమై, దోచిన సొమ్ము దాచిన సొమ్ము ,ధనబలం తో మీ వద్దకు మరోసారి మోసం చేయడం కోసం వస్తున్నారని గతంలో ఇచ్చిన హామీలను ప్రశ్నించాలని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దళితవాడలో దళితులకు దళిత బంధు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం , ఇంటికో ఉద్యోగం,గృహలక్ష్మి పథకాలు అందలేదని, పోడు భూముల పట్టాలు ఇవ్వకపోగా ఆటవి అధికారులతో దాడులు చేయించి కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కూతవేటు దూరంలో సింగరేణి సంస్థ, బిటిపిఎస్ సంస్థ వున్న స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయారని అన్నారు.. వర్షాకాలంలో ఉర చెరువు ద్వారా గ్రామం మొత్తం ముంపు కు గురవుతున్న ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్పర్యం చేశారని అన్నారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచే విధంగా ఏజెన్సీ కనిజ సంపద దోచుకుపోతున్న స్థానిక యువతకు మొండి చేయి చూపెడుతున్న బిటిపిఎస్, సింగరేణి సంస్థల పై మండిపడ్డారు. బి అర్ ఎస్ పార్టీ జండా మోసిన వాళ్ళకే పథకాలు ఇస్తున్నారని మండిపడ్డారు.వచ్చేది బీఎస్పీ పార్టీ ప్రభుత్వమే అని బిఎస్పీ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించిన పది సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల తలరాతలు మారుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. పంచభూతాలు దోచుకునే వాళ్లకు ఓటు వేద్దామా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం పనిచేసే వాళ్ళకి ఓటేద్దామా ఒకసారి ప్రజలు ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు.పదేళ్లుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన ముఖ్యమంత్రి ఎలక్షన్ల ముందు బయటకు వచ్చి నమ్మశక్యంగానీ వాగ్దానాలతో నేల విడిచి సాము చేస్తున్నట్టుగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి నల్లగట్ల రఘు, బి ఎస్ పి పార్టీ పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు వజ్జా శ్యామ్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జి 2 కరుణాకర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యస్ కె సలీమ్ బాబా నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమళ్ళ మోహన్ మణుగూరు మండల అధ్యక్షుడు పీక మల్లేశం అశ్వాపురం మండల అధ్యక్షుడు సి కుమార్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

- నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో 'గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లె ఝాన్సమ్మ' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలు మంగళ హారతులతో కోలాట ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గ్రామ దేవతకు కనక దుర్గ మతకి ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఈ విధంగా చర్యలు చేపడతాం 9 సంవత్సరాలు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే 45 రోజులు నాకోసం మీరు కష్టపడండి రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం నేను కష్టపడతా ఎమ్మెల్యే గెలిపించిన తర్వాత ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసమే ఉపయోగిస్తాను రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుండి ఒక సైనికులు లాగా పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డ్ సభ్యులు పరుశరాములు దుర్గయ్య మరికొంత మంది నాయకులు సుమారు 30 మంది ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళరావు, నిరంజన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమేశ్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న మాజీ ఎంపీటీసీ సతన్న,మాజీ సర్పంచ్ బుచ్చమ్మ సత్తి రెడ్డి అశోక్,రవి మాహేందర్ రమేశ్ రాము సురేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- గాంధీ నగర్ లో క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డ వెంకమ్మ
- దాతలు మాకు సాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబీకులు

**బూర్గంపాడు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ గ్రామంలో సిహెచ్. వెంకమ్మ, భర్త వెంకటేశ్వర్లు వారికి నలుగురు కూతుర్లు, వెంకమ్మ కు క్యాన్సర్ నిర్ధారణ అయినందున హాస్పటల్ కుటుంబ పోషణ అవసరాల నిమిత్తం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వెంకమ్మ ఆమె భర్త వారి కుటుంబం గత 45 సంవత్సరాల నుంచి గాంధీ నగర్ లో నివాసం ఉంటున్నారు భర్త వెంకటేశ్వర్లు ఐటిసి పేపర్ బోర్డులో క్యాజువల్ గా పనిచేసే రిటైర్ అయి ఇంటి దగ్గరే ఉంటున్నారు. వెంకమ్మ ఐటీసీ కాలనీలో మేనేజర్స్ ఇళ్ళల్లో పని చేస్తూ భర్తను నలుగురు కూతుళ్లను పోషించుకుంటూ వచ్చింది. కానీ కాల క్రమంలో ఆ కుటుంబాన్ని చిన్నచూపు చూసి ఆమెకు క్యాన్సర్ అనే మాయ రోగం వచ్చింది గత మూడు నెల క్రితం హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పిటల్స్ లో టెస్ట్ చేయగా క్యాన్సర్ అని నిర్ధారణ అయినది అప్పులు చేసి మరి హాస్పటల్స్ లో చూయించుకున్నారు అయినా సరే క్యాన్సర్ లాస్ట్ స్టేజి అని చెప్పి హాస్పిటల్లో చెప్పినారు. హైదరాబాద్ బసవతారక హాస్పిటల్ లో ప్రస్తుతం ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు ఈనెల 24వ తారీఖున హాస్పటల్ కి రమ్మని చెప్పారు. ఇప్పటివరకు అక్కడ, ఇక్కడ చేతనైన వరకు హాస్పిటల్స్ కి అప్పులు తెచ్చి ఆడపిల్లలు, అల్లుళ్ళు అందరూ ఖర్చు పెట్టారు. ఇప్పుడు హాస్పటల్ కి వెళ్లటానికి రూపాయి లేని దయనీయ స్థితిలో ఉన్నారు దాతలు ఎవరైనా ముందుకొచ్చి మాకు కొంచెం సహాయం చేస్తే వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ప్రాదేయపడుతున్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు 7828028170, 8919643736.



# బిజెపిలో చేరిన గౌడ సంఘం సభ్యులు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం చేంగల్ గ్రామానికి చెందిన గౌడ కుల సంఘం సభ్యులు దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్న మోహన్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కనికరం మధు,కాంతయ్య, మోహన్ గౌడ్,లింబాగౌడ్,గంగాధర్ గౌడ్,మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్

- పలు సూచనలిచ్చిన సీహెచ్ శివలింగయ్య

**పాలకుర్తి , విశాల భారతి:** పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ శిక్షణ తరగతులు పరిసరాలను పరిశీలించారు

ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు స్ట్రాంగ్ గ్రూప్ భద్రతా చర్యలు ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్కు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు మాస్టర్ ట్రేడర్స్ను సిద్ధంగా ఉంచాలని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన ర్యాంపులు త్రాగు నీరు టాయిలెట్ విద్యుత్ తదితర సౌకర్యాలు అన్నిటిని తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట పాలకుర్తి రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్)రోహిత్ సింగ్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి.వెంకటేశ్వర్లు నాయబ్ తాసిల్దార్ (ఎలక్షన్) ఏం.రామ రావు, మండల గిర్థవార్ తదితరులు ఉన్నారు.

# నా జీవితం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అంకితం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర



**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగపురం ఇందిర కు ఆదిష్టానం టికెట్ ప్రకటించిన సందర్భంగా మొట్ట మొదటి సారి స్టేషన్ ఘన్పూర్ కు విచ్చేసిన సందర్భంగా గజమాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సింగపురం ఇందిరా మాట్లాడుతూ..నా జీవితం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి అంకితం అని నా భర్త చనిపోయిన తర్వాత నా కుటుంబం ఎలా సర్దిద్దుకున్నానో నాకు తెలుసునని ఆ రీతిగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలే నా దేవుళ్ళని నాకు కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని అలాంటి పార్టీ అభివృద్ధిలో అన్ని విధాలుగా నియోజకవర్గంలో అందరికీ తోడ్పాటు గా ఉంటానన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే సమయం వచ్చిందని తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ప్రజలు ఎలాగా పనిచేశారో అలాగే బి ఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు నా ఒక్కదానితో సాధ్యం కాదని కార్యకర్తల అందరి సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మహిళా అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, విశాల భారతి:**40 రోజులు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు క్రీయాశీలకంగా పని చేయాలని కోదాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావు లు అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పరిచే బాధ్యత బూత్ లెవల్ కార్యకర్తలదే అన్నారు. పార్టీ మేనిపేస్టో గడప గడపకు ప్రచారం చేయాలన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలకు ఓటర్ జాబితాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ లెవల్ కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. బూత్ లెవల్ కార్యకర్తలకు అన్ని వెళలా అందుబాటులో ఉంటానన్నారు. నియోజకవర్గంలో రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి అని రవీందర్ రావు అన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం, మన తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం అని తెలిపారు. ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోగారు రమేష్, సీనియర్ నాయకులు అజయ్ కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్ రెడ్డి, కోలా ఉపేందర్, కందిబండ సత్యనారాయణ, రామ్ రెడ్డి, సీతారాములు, వెంకట్ రెడ్డి, కవిత, అంజయ్య, ఉపేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.





# సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ రావాలి

- **పోటీ పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని అసమర్థుడు కేసీఆర్**
- **కెసిఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేర**

**చిగురుమామిడి, విశాల భారతి:**సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సుందరగిరి గ్రామాల్లో 6గ్యారంటీ కార్డులతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ మార్నింగ్ వాక్ ను పొన్నం విజయవంతం చేశారు. అనంతరం పొన్న ప్రభాకర్ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 10సంవత్సరాలుగా నిరుద్యోగుల పోటీ పరీక్షలను సరిగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాట ఇచ్చిన అమలు చేసిందని, అబద్ధాలకోరు కేసీఆర్ మాటలు నమ్మవద్దని మరోసారి కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీ కార్డులను తప్పకుండా అమలు చేస్తుందని, ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని పొన్నం ప్రజలను కోరారు. ఈ మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్,అయి రెడ్డి సత్యనారాయణ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న,కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబోద్దీన్,పూల లచ్చిరెడ్డి,యువజన జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ బోయిని నరేశ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్,కోహెడ మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, కోహెడ సీనియర్ నాయకుడు బందెల బాలకిషన్, కోహెడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్,బిక్షపతి,బోమ్మగాని రాజు, ఠాకురు రాణా ప్రతాప్ సింగ్,రఘు బాబు,వివిధ గ్రామాల నుండి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు

- **లక్ష్మీదేవి ప్రతిమల బహుకరణ**
- **అమ్మవారిని దర్శించుకున్న ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్**

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు గులాబీ రంగు వస్త్రధారణలో శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన లో పాల్గొన్నారు. విజయవాడ కనకదుర్గ పాదాల వద్ద ఉంచిన లక్ష్మీదేవి ప్రతిమలను గంగు కృష్ణచైతన్య లావణ్య దంపతుల సహకారంతో స్వర్గీయ గంగు భానుమూర్తి జ్ఞాపకార్థం మహిళలకు బహుకరించారు. పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో కుంకుమార్చన, ఇతర పూజా కార్యక్రమాలని నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, డైరెక్టర్ లు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ఆయనను సత్కరించి ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తో పాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకసారి అవకాశం ఇవ్వండి

- **ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించిన బిజెపి నేత పైడి రాకేష్ రెడ్డి**

**ఆర్మూర్, విశాల భారతి:**బుధవారం ఆర్మూర్ మండలంలోని మగ్గిడి, ఖానాపూర్, అమ్దుపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి నేత పైడి రాకేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఇక్కడి ప్రజలు అవకాశం ఇచ్చారని కానీ వారి పరిపాలన అంతా అవినీతి జరిగిందని పలు పార్టీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థికి ఒకసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు పార్టీ కార్యకర్తలకు బంధువులకు ఇచ్చారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు విజయ భారతి,మరంపల్లి గంగాధర్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బీసీ బిడ్డను ఆశీర్వదించండి

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం కార్యవర్గ సమావేశమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ నేత నారాయణఖేడ్ నియోజకవర్గంలో గత 70 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేకుండా పటేండ్ల పాలన ఇప్పటికీ స్వాతంత్రం రాలేదేమోనన్న అనుమానం వ్యక్తం చేస్తూ ప్రజల పైన జరుగుతున్నటువంటి అన్యాయాలు మాట్లాడుతూ విద్య వైద్యం సత్వర న్యాయం సరైన మార్గంలో జరగడం లేదని పేదలు పేదలు గానే ఉంటున్నారు. బడా బాబులు బడా పటేల్ గానే ఉంటున్నారు. సామాన్య పౌరుడు బతకలేని పరిస్థితి ఏర్పడిందని తెలియజేస్తూ నారాయణఖేడ్లో రాబోయే 2023 ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు అనిల్ కుమార్ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి సిద్ధం అయ్యారు. ప్రతి ఒక్క బహుజన బిడ్డ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలందరూ కూడా తమకు మద్దతిస్తారని ఆశీర్వదిస్తారని తప్పకుండా సామాన్య పౌరుడు చట్టసభల్లోకి వెళ్లాలని నారాయణఖేడ్ ప్రజలు ఆశిస్తున్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేష్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సంగారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు మైపాల్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

**నూతనకల్, విశాల భారతి :**దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు . ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు బాగా పండి రైతులు ,గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ సందర్భంగా చిల్పకుంట్ల గ్రామ లో భగత్ సింగ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి సన్నిధానంలో ఉప్పునూతల అంజయ్య ,పులుసు మల్లేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ విధంగా అమ్మవారి అనుగ్రహంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు అన్నారు .ఈ సందర్భంగా అన్నదాన నిర్వహించినందుకు భగత్ సింగ్ యూత్ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నారాయణఖేడ్ బిఎమ్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాష్ రాథోడ్



**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంలో 12 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేస్తూ నిరంతరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ప్రజల కోసం పోరాటం చేయడంతో గుర్తించి పార్టీ టికెట్ ఇచ్చారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఏ పార్టీ కూడా యువకులకు అవకాశం ఇవ్వలేదు. అర్జున వయసులోని మాకు రెండుసార్లు టికెట్ కేటాయించి ఈ నారాయణఖేడ్ ప్రాంతంలో అన్ని సమస్యలకు పరిష్కారం కోసం టికెట్ కేటాయించింది. అది ప్రజల గొంతుగా అసెంబ్లీలో వినిపించడానికి కృషి చేస్తామని అన్నారు .



# ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్ శరత్ కుమార్

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రానున్న 2023 శాసనసభ ఎలక్షన్ సందర్భంగా నారాయణఖేడ్ కు వచ్చే దారిలో కిషన్ నాయక్ తండాలో చునావ్ పాఠశాల ఓటర్ పై అవగాహన సదస్సులో పాల్గొని పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను సందర్శించారు. ఆ తర్వాత నారాయణఖేల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటింగ్ నిర్వహించే గదులను పరిశీలించి తదుపరి ఆర్డీవో ఆఫీస్ లోని సువిధ వీడియో రూములను పరిశీలించి తెలంగాణ, కర్ణాటక సరిహద్దు అయిన నాగల్ గిద్ద, మండల పరిధిలోని చెక్ పోస్టులను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కును అందరు నిజాయితీగావినియోగించుకోవాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నందున 9 చెక్పోస్టులను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక మహారాష్ట్ర నుండి ఎలాంటి మత్తు, మారక ద్రవ్యాలు, డబ్బు, బంగారం రవాణా కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డిఎస్పి, వెంకటరెడ్డి ఆర్డిఓ. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# గంజాయి పట్టివేత

**ఆమనగల్లు, విశాల భారతి :**:ఆర్టీసీ బస్సులో గంజాయి వస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు మంగళవారం ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పోలీసులు నిఘా ఏర్పాటు చేసారు. బస్సులో లగేజితో వచ్చిన వ్యక్తి దగ్గర తనిఖీ చేయగా గంజాయిగా గుర్తించిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ విలేకర్ల సమావేశం నిర్వహించి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై బలరాం నాయక్ మాట్లాడుతూ మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భైరి శ్రీనివాస్ నుండి 12 కిలోల 531 గ్రాముల గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు. అతను గంజాయిని వైజాగ్ ఏజెన్సీ ప్రాంతంలో శ్రీలత నుండి కొనుగోలు చేసి దానిని కర్నాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ఉమేష్‌కు విక్రయించడానికి హైదరాబాద్ నుండి ఆమనగల్లు మీదుగా బెంగళూరు వెళ్తుండగా సమాచారం మేరకు పట్టుకోవడం జరిగిందని సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై బలరాం నాయక్ తెలిపారు.



# అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తా

- **లోకల్ బిడ్డను ఆదరించండి**

**ఆర్మూర్, విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి బుధవారం ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి విడతలోని టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు లోకల్ వ్యక్తులు ఎమ్మెల్యేగా లేరని తాను లోకల్ బిడ్డను కాబట్టి ఈసారి అధిక మెజార్టీతో గెలిపించి ఆదరించాలని అన్నారు. అదే విధంగా గత పాలకులు కొత్త పింఛన్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇవ్వలేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి రద్దు చేశారు. ఇటీవల ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసింది. కాంగ్రెస్ పార్టీ రాగానే 6 గ్యారంటీలను అమలు చేసి ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తామని తెలిపారు.

**రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి:** ఈనెల 20వ తారీఖున భారత్ జూడో యాత్రలో భాగంగా ఆర్మూర్ కు విచ్చేస్తున్న రాహుల్ గాంధీ కార్నర్ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు తెలిపారు.

**రాకేష్ రెడ్డి నా సవాల్ ను స్వీకరించాలి:** భాజపా నేత పైడి రాకేష్ రెడ్డి తనపై అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. తనకు ఆర్మూర్ ఎమ్మెల్యేకు గత ఏడు సంవత్సరాల నుండి ఎటువంటి సంబంధం లేదని గుర్తు చేశారు. ఆర్మూర్ లోని సిద్దుల గుట్టకు తడి బట్టలతో వస్తా రాకేష్ రెడ్డి రావాలని తన సవాల్ స్వీకరించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కొల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, దుండి రమణ, శ్రీకాంత్, జిమ్మి రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసిఆర్ జనరంజక పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరిక

- **సీఎం కేసిఆర్ జనరంజక పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరిక**

**బాల్కొండ, విశాల భారతి:**సీఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై సర్పంచ్ తండా ఉపసర్పంచ్ గుగులోత్ గణపతి, వార్డు మెంబర్ బుఖ్య మంగిలాల్,రూప్ల తండా నుండి వార్డు మెంబర్ బుక్యా శర్మజి,బుక్య జవహర్లాల్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వేముల ఆదేశాల మేరకు క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి మా పాలన మాకే అందించిన ఘనత సీఎం కేసిఆర్ కే దక్కుతుందనీ వారు కొనియాడారు. తమకు అన్ని విధాల మేలు చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా అభివృద్ధి వైపే ఉంటామని స్వచ్ఛందంగా వచ్చామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల అధ్యక్షుడు తిరుపతి,రాజా రామ్,వైస్ ఎంపిపి పీసరి భూమయ్య,సొసైటీ వైస్ చైర్మన్ అంబర్ సింగ్,భూమ్యా నాయక్ అన్ని తాండల సర్పంచ్ లు పాల్గొన్నారు.



# చర్చి భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలో మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ నిర్మాణ భూమి పూజా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డిని క్రిస్టియన్ మిషనరీ సభ్యులు స్వాగతం పలికినారు. అనంతరం సిల్వ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భూమి పూజా లో పాల్గొన్నారు. అనంతరం మీ పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధిలోకి వచ్చింది అని మరొక్క మారు మీరే ఎమ్మెల్యేగా ఉంటారని పాస్టర్లు దీవించారు. స్థానిక కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షేట్కార్, మిషనరీ సభ్యులు, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, మిషనరీ సభ్యులు, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.



# విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' గ్లింప్స్ విడుదల

స్టార్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమాకు "ఫ్యామిలీ స్టార్" టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ ఎస్వీసీ సంస్థలో నిర్మితమవుతున్న 54వ సినిమా. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఇవాళ ఫ్యామిలీ స్టార్ టైటిల్ టీజర్ ను రిలీజ్ చేశారు. ఫ్యామిలీ స్టార్ టీజర్ లో..ఇంట్లో పనులు చేసే ఫ్యామిలీ మ్యాన్ గా..బయట రౌడీల బెండు తీసే పవర్ ఫుల్ మ్యాన్ గా విజయ్ దేవరకొండ కనిపించారు. లైన్ లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్ కు లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్ కు పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే అని విలన్ ఎగతాళిగా మాట్లాడగా... భలే మాట్లాడతారన్నా మీరంతా...ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషి కాదా...పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా...ఐరెన్ వంచాలా ఏంటి అంటూ పవర్ ఫుల్ డైలాగ్ చెప్పిన విజయ్...విలన్ గ్యాంగ్ లోని ఒకడి తల పగలగొట్టి సారీ బాబాయ్...కంగారులో కొబ్బరికాయ తేవడం మర్చిపోయా..తలకాయ కొట్టేశా అని విలన్ కు షాక్ ఇవ్వడం కూల్ హీరోయిజం చూపించింది. టీజర్ చివరలో బ్యూటిఫుల్ యంగ్ కపుల్ గా విజయ్, మృణాల్ మధ్య ఎమోషనల్ బాండింగ్ రివీల్ చేశారు. టీజర్ తో ఫ్యామిలీ స్టార్ ఒక కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకులను అలరించబోతున్నట్లు తెలుస్తోంది.

# అలీ లాంచ్ చేసిన 'నవ్వుల మాంత్రికుడు రమణారెడ్డి' పుస్తకం ఫస్ట్‌లుక్



పాత తరానికి చెందిన హాస్య నటుడు రమణా రెడ్డి గొప్ప కమెడియన్ అని ప్రముఖ సినీ నటుడు అలీ ప్రశంసలు కురిపించారు. 'నవ్వుల మాంత్రికుడు రమణా రెడ్డి' పుస్తకం ఫస్ట్ లుక్ ను అలీ తన నివాసంలో బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ.. "రమణారెడ్డి లెజెండ్రీ కమెడియన్. ఆయన ఏ పాత్ర చేసిన నెల్లూరు యాసను వదల్లేదు. ఆయన తెరమీద కనిపిస్తే చాలు చప్పట్లు కొట్టేవారు. రేలంగి, అల్లు రామలింగయ్య, రాజబాబు వీళ్లంతా గొప్ప కమెడియన్లు. వీళ్లందరిదీ ఒక స్వర్ణ యుగం. వీళ్ళ గురించి ఈ సందర్భంగా మాట్లాడటం నా అదృష్టం అన్నారు. రమణారెడ్డి గురించి చెప్పాలంటే ఆయనది ఒక స్టైలు. మాయాబజార్ లో అం అః కమ్ కహాలను కూడా మంత్రాలుగా మార్చిన ఘనత ఆయనది. ఆయన టైమింగ్ గొప్పది. మాయాబజార్, గుండమ్మ కథ లాంటి గొప్ప సినిమాలు చూసి ఎదిగాము. ఆయన పుస్తకం ఫస్ట్ లుక్ ను విడుదల చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా"నని చెప్పారు. "సీనియర్ జర్నలిస్టు ఫయాజ్ ఈ పుస్తకాన్ని రాశారు. ఆయనకు నా అభినందనలు. అలాగే ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్న పబ్లిషర్ జీలాన్ బాషాకు కూడా నా అభినందనలని, నెల్లూరు ప్రజలకు కూడా నా నమస్కారం" అని అలీ తెలిపారు.

# భగవంత్ కేసరి లాంటి గొప్ప సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా వుంది

**హీరోయిన్ కాజల్ అగర్వాల్**

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'భగవంత్ కేసరి'. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా శ్రీలీల కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్, పాటలు, ట్రైలర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. భగవంత్ కేసరి దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ కాజల్ అగర్వాల్ విలేకరుల సమావేశంలో 'భగవంత్ కేసరి' విశేషాలని పంచుకున్నారు. నా పాత్ర పేరు కాత్యాయని, ఆమె సైకాలజిస్ట్. చాలా స్మార్ట్, ఇంటెలిజెంట్. అలాగే నా పాత్ర చాలా సరదాగా వుంటుంది. నా పాత్రలో చాలా హ్యుమర్ వుంటుంది. ఈ పాత్ర చేస్తున్నపుడు చాలా ఎంజాయ్ చేశాను. ఈ కథని ఎంచుకోవడానికి కారణం ఇదే. 'భగవంత్ కేసరి' కాన్సప్ట్ నాకు చాలా నచ్చింది. ఆడపిల్లని ధైర్యంగా పెంచడం, అలాగే మహిళా సాధికారత గురించి మాట్లాడే అవసరం ప్రస్తుత సమాజంలో వుంది. మన సూపర్ స్టార్స్ ఇలాంటి కథలు చెప్పడాని ముందుకు రావడం చాలా ఆనందాన్ని ఇస్తుంది. నా పాత్ర ఎలా వుందో అని కాకుండా ఈ కథ చెప్పాల్సిన అవసరం వుందని చేసిన సినిమా ఇది. ఇలాంటి మంచి సందేశం ప్రజల్లోకి వెళ్ళాలి. అలాంటి ఓ గొప్ప సినిమాలో భాగం కావడం ఆనందం వుంది. బాలకృష్ణ చాలా స్వీట్ అండ్ ఫ్రెండ్లీ. ఆయనకు గొప్ప సెన్స్ ఆఫ్ హ్యూమర్ వుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఆయన చాలా నిజాయితీ గల మనిషి. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా మధ్య కొన్ని ఫన్నీ సీన్స్ వున్నాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. అనిల్ రావిపూడి గారి సినిమాలని చాలా ఇష్టపడతాను. ఆయన టైమింగ్, సెన్స్ ఆఫ్ డైరెక్షన్ చాలా బావుంటాయి. ఎఫ్ 2. ఎఫ్ 3 సినిమాలని చాలా ఎంజాయ్ చేశాను. 'భగవంత్ కేసరి'లో ఆయన స్టైల్ వినోదం ఉంటూనే ఒక బలమైన సందేశం కూడా వుంటుంది. ఇది తనకి చాలా ప్రత్యేకమైన సినిమా అవుతుంది. శ్రీలీల చాలా టాలెంటెడ్. చాలా ఎనర్జిటిక్ గా వుంటుంది. సెట్స్ లో చాలా యాక్టివ్ గా వుంటుంది. మంచి పాత్రలు చేయాలనే తపన తనలో వుంది. ఇందులో తను చేసిన విజ్జి పాప పాత్ర కథలో చాలా కీలకం. ఖచ్చితంగా ఈ పాత్ర తనకి మంచి పేరు తీసుకొస్తుంది. తనకు చాలా మంచి భవిష్యత్ వుంటుంది.



# 'తెలుసు కదా' ఘనంగా ప్రారంభం



సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా తమ ప్రొడక్షన్ నంబర్ 30ని అనౌన్స్ చేసింది. 'తెలుసు కదా' అనే టైటిల్‌తో, సోల్‌ఫుల్ లవ్ స్టోరీ గా రూపొందనున్న ఈ చిత్రంతో ప్రముఖ స్టైలిస్ట్, కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. గ్రాండ్ టైటిల్ గ్లింప్స్‌తోఅందరినీ ఆకట్టుకున్నారు. ఈ గ్లింప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. ఈరోజు హైదరాబాద్‌లో కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నేచురల్ స్టార్ నాని ముహూర్తం షాట్‌కి క్లాప్ ఇవ్వగా, హీరోలు నితిన్, ఆది పినిశెట్టి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. దర్శకుడు బాబీ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఆది, నందిని రెడ్డి, కోన వెంకట్, వక్కంతం వంశీ, బొమ్మరిల్లు భాస్కర్, మల్లిక్ రామ్, సితార నాగ వంశీ, నిర్మాత విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ బడ్జెట్‌తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.



# స్టైకింగ్ లుక్స్ తో కియారా

కియారా అద్వానీ యువతరం అత్యంత ఆరాధించే నవనాయిక. వేడి పెంచే అందం సొగసు ఈ బోల్డ్ బోల్డ్ సొంతం. నిరంతరం డేరింగ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ తో గుబులు రేపడం తన ప్రత్యేకత. దానికి తగ్గట్టే సోషల్ మీడియా పోస్టింగులు హీటెక్కిస్తూనే ఉన్నాయి. కియారా ఇటీవల ఒక ప్రముఖ మ్యాగజైన్ ఫోటోషూట్ కోసం కొత్త అవతార్‌లో కనిపించింది. ఈ కొత్త లుక్స్ కుర్రకారు మతులు చెడగొట్టాయని చెప్పాలి. ఈ స్పెషల్ లుక్ సోషల్ మీడియాలో భారీ సంచలనానికి తెర తీసింది. కియారా అద్వానీ ఫెమినా ఫోటోషూట్ కోసం బోల్డ్ అండ్ డస్కీ దుస్తులలో హొయలు పోయింది. ఫెమినా మ్యాగజైన్ ముఖచిత్రం కోసం మ్యూజ్‌గా మారిపోయిన కియరా కొత్త హ్యారీకట్‌లో చాలా అందంగా కనిపించింది. సోమవారం కియారా తన IG ఖాతాలో షూట్ నుండి తన BTS క్లిప్‌ను రిలీజ్ చేయగా అది క్షణాల్లో వైరల్ అయింది. తన భుజం మీదుగా లూజు కర్ల్‌స్‌లో స్టైల్ చేసిన బ్యాంగ్స్ తో కియారా స్పెషల్ గా కనిపించింది. ఎమరాల్డ్ గ్రీన్ వన్-షోల్డర్ స్కింపీ బ్రాలెట్‌లో చిరు అలంకారాలతో అందరినీ విస్మయానికి గురి చేసింది. లాక్మే ఫ్యాషన్ వీక్ 4వ రోజు కియారా అద్వానీ లేటెస్ట్ డిజైనర్ లుక్ తో ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. ఇదే వేదికపై మలైకా అరోరా, రకుల్ ప్రీత్ షోస్టాపర్‌లుగా నిలిచారు. ఇంతలోనే కియరా ఇలా ఫెమినా మ్యాగజైన్ ఫోటోషూట్ నుండి అనేక ఫోటోలను షేర్ చేసింది. కియరా తనలోని కిల్లర్ ఊంప్ ని ప్రదర్శించింది. ఓ క్లిప్ లో కియారా ఆఫ్-వైట్ కో-ఆర్డ్ సెట్... థై స్లిట్ స్కర్ట్‌తో కెమెరాకు పోజులివ్వగా, మరొక పోస్ట్‌లో ట్యూబ్ సిల్వర్ టాప్ దానికి సరిపడే స్కర్ట్ ధరించింది అయితే కియరా దుస్తుల ఎంపిక, ఎక్స్‌ప్రెషన్స్ ప్రతిదీ ప్రముఖ కథానాయికను పోలి ఉండడం ఆసక్తికరం. అభిమానులు కియారా లుక్‌ని ఈషా డియోల్ లుక్స్‌తో పోల్చడం ఇంటర్నెట్‌లో హీటెక్కించింది. స్టైకింగ్ లుక్స్ తో ఈ బ్యూటీ అభిమానులను మంత్రముగ్దులను చేసింది. చాలా మంది కియరాను హాట్ అండ్ స్టన్నింగ్ గాళ్ అంటూ కీర్తించారు. నెటిజనుల్లోని ఒక విభాగం 2000 చిత్రం 'ధూమ్'లోని ఈషా డియోల్ లుక్ తో సారూప్యత చూసారు. రెండు ఫ్రేమ్‌లలో ఆమె ఈషా డియోల్ లాగా ఉంది! అని ఒక నెటిజన్ రాసారు. మరొకరు "ఆమె నిజంగా ఈషా లాగా తన హెయిర్ కట్ తో కనిపించింది అని వ్యాఖ్యానించారు. అంతేకాదు కొందరు ..డ్రీమ్ గర్ల్ 2 చిత్రంలో ఆయుష్మాన్ ఖురానాలా కనిపిస్తుందని కామెంట్ చేసారు. డ్రీమ్ గర్ల్ 2 'పూజ..' లాగా ఉన్నారు అని ఒకరు వ్యాఖ్యానించారు.

# 'జపాన్' టీజర్ విడుదల



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో కార్తి ప్రస్తుతం జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వంలో అవుట్ అండ్ అవుట్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'జపాన్' చేస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన జపాన్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ టీజర్ ని మేకర్స్ ఈ రోజు విడుదల చేశారు. హార్ట్ ఆఫ్ ది సిటీలో ఒకడు కన్నమేసి రెండు వందల కోట్ల విలువల చేసే నగలు ఎత్తుకు పోతే మీ లా అండ్ ఓర్డ్ ఏం చేస్తుంది ? ఈ దొంగతనం స్టయిల్ చూస్తే జపాన్ ది లానే అనిపిస్తుంది ఇండియా అంతటా జపాన్ పై 182 కేసులు వున్నాయి. నాలుగు రాష్ట్రాల పోలీసులు వాడి కోసం వెతుకుతున్నారు. కానీ ఒక్కసారి కూడా వాడు ఎవ్వరికీ దొరక లేదు. జపాన్ రేంజే వేరు. అమ్మాయిలు, గోల్డ్ తో ఫుల్ టైమ్ ఎంజాయ్ చేసే మాస్ ఐటెం రాజా'' ఇలా డిఫరెంట్ పాత్రలు జపాన్ కోసం చెప్పే వాయిస్ ఓవర్ లో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. టీజర్ లో అడ్వెంచరస్ యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు కార్తి డిఫరెంట్ గెటప్స్ నెక్స్ట్ లెవల్ లో వున్నాయి. ఎక్స్ట్రార్డినరీ లుక్స్, పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులని కట్టిపడేశారు కార్తి. చివర్లో 'ఎన్ని బాంబులు వేసిన ఈ జపాన్ ఎవరూ ఏం పీకలేర్రా'' అని కార్తి చెప్పిన డైలాగ్, వాయిస్ మాడ్యులేషన్ చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.